SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్

D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక


వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : మంగళవారం 29 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 217



## 'వైఎస్ఆర్ జలకళ' పథకానికి శ్రీకారం

- 'వైఎస్ఆర్ జలకళ' కోసం రూ.2,340 కోట్లు
- మీటర్లు బిగించడం ద్వారా ఏ ఇబ్బంది ఉండదు: సీఎం జగన్

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 29 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ఎన్నికల హామీని నెరవేర్చారు. 'వైఎస్ఆర్ జలకళ' పథకానికి శ్రీకారం చుట్టారు. మెట్టభూములకు సాగు నీరు అందించేందుకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ జలకళ (ఉచిత బోర్లు) పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మంది రైతులకు ఉచితంగా వ్యవసాయ బోర్లు వేయనున్నారు. 'వైఎస్ఆర్ జలకళ' కోసం ప్రభుత్వం రూ.2,340 కోట్లు ఖర్చుచేయబోతుంది. 5 లక్షల ఎకరాలకు ఉచిత బోర్ల ద్వారా సాగునీరు అందించనుంది. బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల కష్టాలను పాదయాత్రలో స్వయంగా చూసిన జగన్ వారికి అండగా నిలుస్తానని అప్పట్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. నవరత్నాల్లో భాగమైన ఆ హామీని నేడు నెరవేర్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు కోసం మరో అడుగు ముందుకు వేశామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అర్హులైన రైతులందరికీ ఉచిత బోర్లు ద్వారా వారి మెట్ట భూములకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. శాస్త్రీయంగా భూగర్భ జల సర్వే అనంతరం బోరు వేసే ప్రాంతాన్ని గుర్తిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పారదర్శకత కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. దరఖాస్తు నుంచి బోర్ డ్రిల్లింగ్ వరకు ఎప్పటికప్పుడు రైతుకు సమాచారం అందుబాటులో ఉండే విధంగా దీనిని రూపొందిస్తామని తెలిపారు.

**సర్వే ఖర్చులు కూడా ప్రభుత్వమే..**

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్ మాట్లాడుతూ.. "వైఎస్ఆర్ జలకళ' కోసం రూ.2,340 కోట్లు ఖర్చు చేయబోతున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బోర్లు వేయించడంతో పాటు మోటార్లు బిగిస్తాం. మోటార్ల కోసం మరో రూ.1600 కోట్లు ఖర్చు పెడుతున్నాం. వాలంటీర్ల సహకారంతో గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. (మిగతా 7వ పేజీలో)

## వ్యవసాయ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ:** పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో రైతుల ఆందోళనలకు కారణమైన వ్యవసాయ బిల్లులు చట్టరూపం దాల్చాయి. ఆదివారం విడుదలైన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మూడు బిల్లులను ఆమోదించారు. అవి.. రైతు ఉత్పత్తుల వాణిజ్యం, వ్యాపారం (ప్రోత్సాహం, వసతుల కల్పన) బిల్లు-2020, రైతు(సాధికారత, రక్షణ) ధరల హామీ, వ్యవసాయ సేవల బిల్లు-2020, నిత్యావసరాల(సవరణ) బిల్లు-2020. వీటిలో.. రైతు ఉత్పత్తుల వాణిజ్యం, వ్యాపారం (ప్రోత్సాహం, వసతుల కల్పన) బిల్లు అమల్లోకి వస్తే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను రాష్ట్రాల ఆధీనంలోని మండీలకు వెలుపల విక్రయించుకునే వెసులుబాటు ఉంటుంది. అదేవిధంగా, రైతు(సాధికారత, రక్షణ) ధరల హామీ, వ్యవసాయ సేవల చట్టంతో కాంట్రాక్టు వ్యవసాయానికి దారులు తెరుచుకుంటాయి. మూడోది.. నిత్యావసరాల(సవరణ) బిల్లు. దీని ద్వారా బంగాళా దుంపలు, ఉల్లిగడ్డలు, వంటనూనెలు, చిరుధాన్యాల సరఫరా, ఉత్పత్తి, పంపిణీపై నియంత్రణలు తొలిగిపోతాయి. ఈ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సమయంలో కూడా ప్రతిపక్షం నిరసనలు తెలిపింది. ఈ బిల్లులను నిరసిస్తూ అధికార ఎన్‌డీఏ నుంచి శిరోమణి అకాలీదళ్ పార్టీ బయటకు వచ్చింది.

**కశ్మీరీ, డోంగ్రీ, హిందీ..**

జమ్మూకశ్మీర్‌లో ఉర్దూ, ఇంగ్లిష్‌తోపాటు కశ్మీరీ, డోంగ్రీ, హిందీలకు అధికార భాషల హోదా కల్పించే బిల్లును కూడా రాష్ట్రపతి కోవింద్ ఆమోదించారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలయింది. జమ్మూకశ్మీర్ అధికార భాషల బిల్లు-2020ను ఇటీవలి వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఆమోదించింది.

**బీజేపీని నిలదీయండి: కాంగ్రెస్**

వ్యవసాయ రంగం, రైతుల పాలిట కేన్సర్‌లా మారిన వ్యవసాయ బిల్లులను వ్యతిరేకించాలనీ, ఈ విషయంలో ఎన్‌డీఏను వీడి బయటకు రావాలని జేడీయూ, ఎల్‌జేపీ, జేజేపీ పార్టీలను కాంగ్రెస్ కోరింది. ఇలా ఉండగా, వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా పంజాబ్‌లో రైతుల ఆందోళనలు ఆదివారం కూడా కొనసాగాయి. అమృత్‌సర్ ఢిల్లీ మార్గంలో రైలు పట్టాలపై కూర్చుని నిరసన తెలిపారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేతృత్వంలో రైతులు బుధవారం నుంచి రైలు రోకోలు జరుపుతున్న విషయం తెలిసిందే.


## 2న అమెరికా విద్యపై అంతర్జాల సదస్సు




**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 29 :** రాష్ట్రంలోని విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యావకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో వినూత్న ప్రయత్నం చేపడుతోంది. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం, తొలిసారిగా ఒకే సారి అమెరికాలోని వంద అత్యుత్తమ విశ్వవిద్యాలయాలను అంతర్జాలంలో ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. ఈ సదస్సు ద్వారా అమెరికాలో చదువుకోవడానికి విద్యార్థులకు ఉన్న అవకాశాలు, ఆర్థిక ప్రోత్సహకాలు, గుర్తింపు తదితర అనేక అంశాలపై విశ్వ విద్యాలయాల అధికారులు విద్యార్థులకు నేరుగా సమాచారం అందిస్తారు. అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా రాష్ట్రంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించాలని, విదేశీ విద్యావకాశాలు కూడా కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

(మిగతా 8వ పేజీలో)

## మేకను మింగిన కొండచిలువ..



వన్యప్రాణులకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఓ కొండ చిలువను అటవీ శాఖ అధికారులు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. రామ్ పూర్ జిల్లాలోని సిహారి గ్రామంలో ఆదివారం నాడు ఓ భారీ కొండచిలువ కనిపించింది. అప్పుడే ఏదో జీవిని మింగినట్లుగా కనిపించగా.. కదల లేకుండా పోయింది. అటవీ ప్రాంతానికి దగ్గరలో ఈ కొండా చిలువ కనిపించింది. సాధారణంగా తినే జంతువు కంటే మరేదో జంతువును మిగిందని స్థానికులు భావించారు. కనీసం కదలడానికి కూడా ఆ కొండ చిలువకు వీలు కాలేదు. ఆ కొండచిలువను చూస్తూ స్థానికులు కూడా కాస్త భయాందోళనకు గురయ్యారు. దీంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. సిహారి గ్రామంలో ఆ కొండచిలువ కనిపించింది. మా టీమ్ కొండ చిలువను పరిశీలించి.. స్థానికంగా ఉన్న అడవిలో వదిలిపెట్టి వచ్చారు. ఆ కొండచిలువ మేకను మింగినట్లు ఉంది. అందుకే కదలలేకపోయిందని చెప్పారు. ఆ కొండ చిలువను ఓ ట్రాక్టర్‌లో వేసుకుని తరలించినట్లు తెలిపారు.

## 1నుంచి సినిమా హాళ్లు, టూరిస్ట్ స్పాట్లకు అనుమతి



**ఢిల్లీ:** అన్ లాక్ 4.0 ఈ నెల 30వ తేదీతో ముగియనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి అన్ లాక్ 5.0లోకి ప్రవేశించబోతున్నాం. అయితే కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది. గత 7 నెలల నుంచి మూసివేసిన సినిమా థియేటర్లు, పర్యాటక ప్రాంతాలకు అనుమతించబోతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీనికి సంబంధించి కేంద్ర నిర్ణయం తీసుకుందని.. ప్రకటించడమే తరువాయి అని సమాచారం. అన్ లాక్ 5.0.. గతంతో పోలిస్తే అన్ లాన్ 5.0లో మరిన్ని సడలింపులు ఉండనున్నాయి. ఇటీవల సీఎంలతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సందర్భంలో దీనిపై ప్రస్తావించారు. ఇదివరకు ఉన్న కంటైన్మెంట్ జోన్ల స్థానంలో మైక్రో-కంటెయిన్ మెంట్ జోన్ల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన సమావేశంలో వచ్చిన సంగతి తెలిసిందే. కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్వల్ప కాలం లాక్ డౌన్, కర్ఫ్యూ విధించాలని సీఎంలకు సూచించారు. పండగల సీజన్.. మరోవైపు దేశంలో దసరా, దీపావళి పండగ సీజన్ ఆరంభమవబోతోంది. తర్వాత క్రిస్మస్ కూడా ఉండనుంది. ఈ క్రమంలో మరిన్ని నిబంధనలను సడలించాలని భావిస్తోంది. ప్రజల యాక్టివిటీ పెంచడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతోపాటు సినిమా హాల్స్ తిరిగి తెరచుకోవచ్చని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బార్లు, క్లబ్బులు తెరచుకున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 1 నుంచి సినిమా హాల్స్ తెరచుకోవచ్చని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. 50 శాతం కన్నా తక్కువ.. సినిమా హాళ్లలో లైన్ వదిలి లైన్‌లో సీట్లను ఖాళీగా ఉంచాలని స్పష్టంచేసింది. 50 శాతం కన్నా తక్కువ ప్రేక్షకులతో సినిమాలను ప్రదర్శించుకునేందుకు అన్ లాక్ 5.0లో అనుమతి లభించనుంది. దీనికి సంబంధించి కేంద్ర హెూమ్ శాఖకు సమాచార ప్రసార శాఖ కార్యదర్శి అమిత్ ఖారే లేఖ కూడా రాశారు. మరోవైపు పర్యాటక శాఖకు సడలింపులు లభించే అవకాశం ఉంది. పర్యాటకులకు స్వాగతం పలికేలా అన్ని టూరిజం స్పాట్లు తెరచుకునే ఛాన్స్ ఉంది. టూరిస్టులకు ఆహ్వానం.. ఉత్తరాఖండ్ టూరిస్టులను స్వాగతిస్తోంది. కరోనా రిపోర్టు, క్వారంటైన్ లేకుండానే రాష్ట్రానికి పర్యాటకులు వచ్చి పోవచ్చని స్పష్టంచేసింది. అక్టోబర్ నుంచి విద్యా సంస్థలకు కూడా మరిన్ని సడలింపులు ఉండనున్నాయి. ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్రం స్పష్టం చేస్తుందని విశ్వసనీయంగా తెలిసింది. పలు రాష్ట్రాల్లో 9 నుంచి 12 తరగతులకు క్లాసులు నడుస్తున్నాయి.

## పాఠకులకు విజ్ఞప్తి

www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.

## నవంబర్‌లో ప్రత్యేక పరీక్ష ద్వారా ట్రిపుల్ ఐటీ ప్రవేశాలు




**విజయవాడ, వార్తావళి, సెప్టెంబర్ 29 :** ట్రిపుల్ ఐటీ ప్రవేశాల కోసం ఈ ఏడాది ప్రత్యేకంగా ఒక కామన్ ఎంట్రన్స్ టెస్టును నిర్వహిస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి డా సురేష్ స్పష్టం చేశారు. నవంబర్ మొదటి, రెండు వారాల్లో ట్రిపుల్ ఐటీ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని భావిస్తున్నామని మంత్రి డా. సురేష్ వివరించారు. ఈ మేరకు ట్రిపుల్ ఐటీల యాజమాన్యం తీర్మానం చేశాయని చెప్పారు. అయితే అందుకోసం చట్టంలో సవరణ చేయాల్సి ఉంటుందని, ఆ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఆబ్జెక్టివ్ పద్ధతిలో వంద మార్కులకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రత్యేక పద్ధతిలో ఓఎంఆర్ ఆధారితంగా ఆఫ్లైన్లో నిర్వహించే ఈ ప్రవేశపరీక్షలో మ్యాథ్స్‌కు 50, సైన్స్ కు50 మార్కులు ఉంటాయని చెప్పారు. పదో తరగతి సిలబస్ ఆధారంగాఉండే ఈ పరీక్ష కోసం ప్రతి మండలానికి ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని, తెలంగాణలో కూడా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆర్జీయూకేటీ (ట్రిబుల్ ఐటీ)లో ఏటా పదో తరగతి ఫలితాల ఆధారంగా ప్రవేశాలు జరుగుతున్నాయని, ఈ ఏడాది కరోనా కారణంగా పదో తరగతి పరీక్షలను రద్దు చేసి అందరినీ పాస్ చేసిన విషయం తెలిసిందేనని మంత్రి తెలిపారు.

## జశ్వంత్ సింగ్ కన్నుమూత

**రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ నివాళులు**

**న్యూఢిల్లీ:** కేంద్ర మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన జశ్వంత్ సింగ్(82) ఆదివారం గుండెపోటుతో కన్నుమూశారు. చాన్నాళ్లుగా ఆయన పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మాజీ ఆర్మీ అధికారి అయిన జశ్వంత్ సింగ్ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుల్లో ఒకరు. జశ్వంత్ సింగ్ మృతిపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు, పార్టీలకతీతంగా పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఆయన ఆర్థిక, రక్షణ, విదేశాంగ తదితర కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. 2014లో తన ఇంట్లో ఆయన కింద పడి, తీవ్రంగా గాయపడడంతో ఆర్మీ రీసెర్చ్ అండ్ రిఫరల్ వైద్యశాలలో చేర్చి చికిత్స చేశారు. ఆ తరువాత కూడా పలు అస్వస్థతలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. ఈ జూన్‌లో మరోసారి ఆస్పత్రిలో చేరారు. 'కేంద్ర మాజీ మంత్రి, మేజర్(రిటైర్డ్) జశ్వంత్ సింగ్ సెప్టెంబర్ 27 ఉదయం 6.55 గంటలకు మరణించారు. 25 జూన్, 2020లో ఆయన ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుంచి సెప్సిస్, మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్, గతంలో తలకు తగిలిన దెబ్బకు చికిత్స అందిస్తున్నాం. ఆదివారం ఉదయం తీవ్రస్థాయిలో గుండెపోటు వచ్చింది. ఆయనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి ఫలించలేదు' అని ఆర్మీ రీసెర్చ్ అండ్ రిఫరల్ ఆసుపత్రి ఒక ప్రకటనలో వివరించింది. రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌లో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు ముగిశాయి. జశ్వంత్ సింగ్ కుమారుడు మానవేంద్ర సింగ్ అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ సైనికుడు, సమర్థుడైన పార్లమెంటేరియన్, అద్భుతమైన నాయకుడు, మేధావి అయిన జశ్వంత్ సింగ్ మృతి తననెంతో కలచివేసిందని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దేశానికి జశ్వంత్ సింగ్ ఎన్నో సేవలందించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మానవేంద్ర సింగ్‌కు ప్రధాని ఫోన్ చేసి సంతాపం తెలిపారు. జశ్వంత్ తనకు అత్యంత సన్నిహితుడైన సహచరుడని బీజేపీ సీనియర్ నేత అద్వానీ పేర్కొన్నారు. (మిగతా 6వ పేజీలో)



## విలేకరులు కావలెను

'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.
ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావెలెను.
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

# జాతీయం-అంతర్జాతీయం

## కేంద్ర పోలీసు బలగాల్లో 36వేల మందికి కరోనా!



**దిల్లీ:** దేశవ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. అటు కేంద్ర పోలీసు బలగాలు వైరస్ ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఇప్పటివరకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని పోలీసు బలగాల్లో దాదాపు 36వేల మంది వైరస్ బారినపడగా వీరిలో 128మంది మృత్యువాతపడ్డట్లు తాజా నివేదిక స్పష్టంచేసింది. ముఖ్యంగా సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, ఎన్ఎస్‌జీతో పాటు ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వైరస్ బారినపడిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఇప్పటికే 30వేల మంది కోలుకోగా మరో 6వేల క్రియాశీల కేసులు ఉన్నాయి. వైరస్ బారినపడిన మొత్తం కేంద్ర పోలీసుల్లో ఎక్కువగా బీఎస్ఎఫ్ సిబ్బందే ఉన్నట్లు తాజా నివేదిక స్పష్టం చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులో విధులు నిర్వర్తించే బీఎస్ఎఫ్ జవాన్లలో ఇప్పటివరకు 10,636 మందిలో ఈ వైరస్ బయటపడింది. ఇక సీఆర్‌పీఎఫ్‌లో మరో 10,602మంది పోలీసులకు వైరస్ సోకగా, సీఐఎస్ఎఫ్‌లో 6466 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఐటీబీపీలో 3845, ఎస్ఎస్‌బీలో 3684, ఎన్‌డీఆర్ఎఫ్‌లో 514తోపాటు ఎన్ఎస్‌జీలో 250మందిలో వైరస్ బయటపడింది. అయితే వైరస్‌సోకిన కేంద్ర పోలీసుల్లో 52మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, బీఎస్ఎఫ్‌లో 29, సీఐఎస్ఎఫ్‌లో 28మంది చనిపోయారు. ఐటీబీపీ, ఎస్ఎస్‌బీలలో తొమ్మిది మంది చొప్పున కరోనా సోకి ప్రాణాలు కోల్పాయారు. దేశవ్యాప్తంగా కరోనా విజృంభణ కొనసాగుతున్నప్పటికీ కేంద్ర పోలీసు బలగాలు మాత్రం విధుల్లోనే ఉన్నాయి. సెలవులు ముగించుకొని తిరిగి విధులకు హాజరయ్యే పోలీసులను కచ్చితంగా క్వారంటైన్‌లో ఉంచుతున్నామని పోలీసు అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా వైరస్ సోకిన వారికి ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇదిలాఉంటే, దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య 60లక్షలకు చేరువైంది. వీరిలో ఇప్పటివరకు 94వేల మంది మృత్యువాతపడ్డట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

## బెంగళూరులో ఎన్ఐఏ కార్యాలయం పెట్టండి: ఎంపీ



**బెంగళూరు:** ఉగ్రవాద కార్యకలాపాలకు బెంగళూరు స్థావరంగా మారుతోందని భాజపా ఎంపీ తేజస్వి సూర్య ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ను బెంగళూరులో ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కోరినట్లు ఎంపీ తెలిపారు. భారత్ సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరులో స్లీపర్‌సెల్ ఉగ్ర దళాలను పోలీసులు భగ్నం చేశారని వెల్లడించారు. ఉగ్రవాద సంస్థలు తమ ఉగ్రవాద కార్యకలాపాల కోసం బెంగళూరును 'ఇన్‌క్యుబేషన్ సెంటర్'గా తయారు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. భాజపా యువ మోర్చా అధ్యక్షుడిగా తేజస్వి సూర్య నిన్ననే ఎంపికైన విషయం తెలిసిందే. కర్ణాటకలో ఉగ్రవాద కార్యక్రమాలను అడ్డుకోవడానికి మంచి వసతులు, తగిన సిబ్బందితో ఎన్ఐఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తేజస్వి సూర్య వెల్లడించారు. దీనికి అమిత్ షా సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే ఎస్పీ కేడర్ స్థాయి అధికారిని నియమించి శాశ్వతంగా కార్యాలయం ఏర్పాటు చేసేలా అధికారులకు సూచిస్తానని అమిత్ షా చెప్పారని బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వి సూర్య తెలిపారు. యువమోర్చా అధ్యక్షుడిగా దేశవ్యాప్తంగా యువతను భాజపా వైపు వచ్చేలా కృషి చేస్తానని తేజస్వి చెప్పారు. ఓ సామాన్య కార్యకర్తను యువ మోర్చా అధ్యక్షుడిగా చేయడం కేవలం భాజపాలోనే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు.

## రికవరీ భారత్: 50లక్షల మంది డిశ్చార్జ్!



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతున్నప్పటికీ కోలుకుంటున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతోంది. నిత్యం దాదాపు 85వేల పాజిటివ్ కేసులు బయట పడుతుండగా కోలుకుంటున్న వారిసంఖ్య కూడా 70వేలకుపైనే ఉంటోంది. తాజాగా నిన్న 7,09,394 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. నిన్న ఒక్కరోజే 82,170 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో కరోనా కేసుల సంఖ్య 60లక్షల 74వేలకు చేరింది. వీరిలో ఇప్పటివరకు 50లక్షల 16వేల మంది కోలుకొని డిశ్చార్జి అయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. గడిచిన 24గంటల్లో 75వేల మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. కేవలం గత 11రోజుల్లోనే 10లక్షల మంది కోలుకున్నారు. ఒక్కోసారి రోజువారీ పాజిటివ్ కేసుల కంటే రికవరీల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇప్పటివరకు ఐదుసార్లు రికవరీ సంఖ్య అధికంగా నమోదైంది. ప్రస్తుతం దేశంలో 9లక్షల 62వేల క్రియాశీల కేసులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా కరోనా బాధితుల రికవరీ రేటు 82.58 శాతంగా ఉంది. ఇక కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య పెరుగుతూనే ఉంది. నిత్యం దాదాపు వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. నిన్న మరో 1039మంది కరోనా రోగులు చనిపోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. దీంతో ఇప్పటివరకు కరోనాతో మృతిచెందిన వారిసంఖ్య 95,542కు చేరింది. కేవలం ఒక్క మహారాష్ట్రలోనే నిత్యం 400లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పటివరకు అక్కడ 35వేల మంది మృత్యువాతపడ్డారు. తమిళనాడులో 9వేల మంది ప్రాణాలు కోల్పోగా కర్ణాటకలో 8500మంది కరోనా రోగులు మృత్యువాతపడ్డారు. ప్రస్తుతం దేశంలో కరోనా మరణాల రేటు 1.57శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా కరోనా తీవ్రత కొనసాగుతూనే ఉంది.

## రైతుల నిరసనల్లో పాల్గొననున్న రాహుల్ !



**దిల్లీ:** కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లులపై విపక్షాలు మొదటి నుంచి వ్యతిరేకత వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అవి పార్లమెంట్‌లో పాసై, రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పొందాయి. దాంతో ప్రతిపక్షాలు, వ్యవసాయ సంఘాల నేతృత్వంలో ఆందోళనలు మిన్నంటాయి. స్వయంగా పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా ధర్నాకు దిగనుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. స్వాతంత్ర్య సమరయోధుడైన భగత్ సింగ్ పూర్వీకుల గ్రామమైన ఖట్కర్ కలాన్‌లో ఆయన ధర్నాలో పాల్గొననున్నారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పంజాబ్‌లో జరిగే ఆందోళనలకు నాయకత్వం వహిస్తారని, ర్యాలీలో మాట్లాడతారని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆయన ఎక్కడ ప్రసంగిస్తారనే దానిపై తుది నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నాయి. ఆయన హరియాణాలో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ రోజు ఉదయం 15-20 మంది వ్యక్తులు దిల్లీలోని ఇండియా గేట్ వద్ద గుమిగూడి, ఒక ట్రాక్టర్‌ను తగలబెట్టడంతో పాటు కాంగ్రెస్ అనుకూల నినాదాలు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా పంజాబ్ యూత్ కాంగ్రెస్ దిల్లీలో జరిగిన నిరసనల్ని ఫేస్‌బుక్ పేజ్‌లో లైవ్ స్ట్రీమ్ చేయడం గమనార్హం. ఈ రెండు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా నిరసనలకు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. కర్ణాటకలో 108 రైతు సంఘాలు రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. హుబ్లీలో దుకాణదారులకు పూలు ఇచ్చి మద్దతు కోరాయి. వారికి కాంగ్రెస్, జేడీఎస్ మద్దతు ప్రకటించాయి. తమిళనాడులో భారీ నిరసనలకు డీఎంకే నాయకత్వం వహిస్తోంది. కాగా, దిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ అసలు రంగు బయటపడిందని విమర్శించారు. రైతుల పేరుతో కొన్ని అసాంఘిక శక్తులు అరాచకాన్ని సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. రైతులను తప్పుదోవపట్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు..దిల్లీ ఘటనను ఖండించారు.

## ఇక వైదొలుగుతాం : అమిత్ షాకు లేఖ




**పట్నా :** అసెంబ్లీ ఎన్నికలకు సమయం? దగ్గరపడుతున్నాకొద్దీ బిహార్‌లో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల కావడంతో సీట్ల పంపకాలపై చర్చలు షూరు అయ్యాయి. విపక్షాలైన కాంగ్రెస్-ఆర్జేడీ ఇదివరకే ఓ అవగాహన కుదుర్చుకోగా.. ఆ కూటమిలో మరికొన్ని పార్టీలు వచ్చిచేరే అవకాశం ఉంది. ఇక అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకం పార్టీ నేతలకు తలనొప్పిగా మారింది. బీజేపీ-జేడీయూ మధ్య చర్చలు సానుకూలంగా ఉన్నా.. కేంద్రమంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ నేతృత్వంలోని మూడో భాగస్వామ్యపక్షం లోక్‌జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ)తో అసలు చిక్కొచ్చి పడుతోంది. జేడీయూ ప్రతిపాదిస్తున్న 50-50 ఫార్ములాను తమకు వర్తింపచేయాలని పట్టుపడుతోంది. లేదంటే తమదారి తాము చేసుకుంటామని సవాలు విసురుతోంది. ఎల్‌జేపీ డిమాండ్స్‌పై అధికార జేడీయూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మీరు తమ కూటమిలో లేనేలేరని తాము భావిస్తున్నామని తేల్చిచెబుతోంది. ఈ నేపథ్యంలో ఎల్‌జేపీ చీఫ్ చిరాగ్ పాశ్వాస్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఆదివారం ఓ లేఖరాశారు. సీట్ల పంపకాలపై నాన్చుడు ధోరణి ఇక సాగదని, తమకు ఇచ్చేందేంటో వెంటనే చెప్పాలని ఆ లేఖలో డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. జేడీయూ తీరుతో తమ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారని భవిష్యత్‌లోనూ ఇలాగే కొనసాగితే కూటమిలో ప్రసక్తేలేదని వాపోయినట్లు సమచారం. తమనక నష్టం జరుగున్న కూటమిలో తాము ఇక ఉండలేని చెప్పిట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తమకు అపారమైన నమ్మకం, విశ్వాసం ఉందని చిరాక్ లేఖలో స్పష్టం చేశారు. ఇక ఇదే లేఖను బీజేపీ జాతీయ కార్యదర్శి జేపీ నడ్డాకు సైతం పంపించారు. కాగా మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి ఎన్నికల షెడ్యూల్ ఇదివరకే విడుదలైన విషయం తెలిసిందే. ముడు విడతల్లో జరిగే ఈ ఎన్నికలకు అక్టోబర్ 28న తొలివిడత పోలింగ్ జరుగనుంది. నవంబర్ 3న రెండో విడత, మూడో విడత నవంబర్ 7న జరుగనుంది. నవంబర్ 10 ఓట్ల లెక్కింపు చేపట్టి తుది ఫలితాలను ప్రకటించనున్నారు.

## యుఎస్ కంటే భారత్‌లోనే ట్రంప్ ఎక్కువ పన్నులు కట్టారట!



**వాషింగ్టన్:** ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చుట్టూ కొత్త కొత్త వివాదాలు చుట్టుకుంటున్నాయి. ఎన్నికల ఫలితాలు తనకు ప్రతికూలంగా వస్తే అధికార బదిలీ అంత సులువు కాదని సంకేతాలిచ్చి ఇప్పటికే విమర్శలపాలైన ఆయన తాజాగా అక్కడి ఫెడరల్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగవేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఆధారాలతో సహా ప్రచురించిన ఓ కథనం చర్చనీయాంశంగా మారింది. బిలియన్ డాలర్ల సామ్రాజ్యానికి అధిపతి అయిన ట్రంప్ ఓ సంవత్సరంలో కేవలం 750 డాలర్ల పన్ను మాత్రమే చెల్లించారని ఆ కథనం కుండబద్దలు కొట్టింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన 2016లో 750 డాలర్లు మాత్రమే ఫెడరల్ ప్రభుత్వానికి పన్నుగా చెల్లించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. అలాగే శ్వేతసౌధంలో అడుగుపెట్టిన తొలి సంవత్సరం 2017లోనూ 750 డాలర్లు మాత్రమే చెల్లించినట్లు వెల్లడించింది. గత 20 ఏళ్ల ఆదాయ పన్ను రిటర్నుల రికార్డులను సంపాదించిన న్యూయార్క్ టైమ్స్ ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. గత 15 ఏళ్లలో మొత్తం 10 సంవత్సరాలు ట్రంప్ ఫెడరల్ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టలేదని తెలిపింది. విదేశాల్లోనూ పన్నులు చెల్లిస్తున్నట్లు ఓ సందర్భంలో ట్రంప్ స్వయంగా వెల్లడించారు. 2017లో ఆయన, ఆయన కంపెనీలు కలిపి భారత ప్రభుత్వానికి 1,45,400 డాలర్లు పన్ను రూపంలో చెల్లించినట్లు టైమ్స్ ఓ సందర్భంలో పేర్కొంది. ఈ లెక్కన అమెరికాలో చెల్లించిన దానితో పోలిస్తే 2017లో ట్రంప్ భారత్‌లో కట్టిన పన్నులే ఎక్కువ! దీనిపై స్పందించిన ట్రంప్ అవన్నీ తప్పుడు వార్తలంటూ కొట్టిపారేశారు. తాను పన్నులన్నీ చెల్లిస్తూ వస్తున్నానని తెలిపారు. రిచర్డ్ నిక్సన్ అధ్యక్ష హోదాలో ఉన్న నాటి నుంచి ఆ పదవిలో ఉన్న ప్రతిఒక్కరూ ప్రతి ఏడాది వారి ఆదాయపు పన్ను వివరాలను బహిర్గతం చేస్తూ వచ్చారు. ట్రంప్ మాత్రం ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారు. పైగా ఆదాయపు పన్ను వివరాలు తెలియజేయాలని కోరిన వారితో ట్రంప్ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. దీంతో ఆ వివరాల్లో అంతలా ఏముందనే అనుమానాలు తీవ్రమయ్యాయి. 2016లో కీలకంగా మారిన ఈ అంశంపై చర్చ కొనసాగుతూనే ఉంది. తాజాగా రెండోసారి అధ్యక్ష రేసులో ఉన్న సమయంలోనూ ఇది ప్రత్యర్థులకు ప్రధాన అస్త్రంగా మారింది. ట్రంప్ ఆర్గనైజేషన్‌కు చెందిన న్యాయవాది ఆలెన్ గార్టెన్ న్యూయార్క్ టైమ్స్ కథనంపై స్పందించారు. "అన్నీ కాకపోయినా.. అందులో ఉన్న చాలా విషయాలు అవాస్తవాలు. గత పదేళ్లలో ట్రంప్ మిలియన్ల డాలర్ల వ్యక్తిగత పన్ను చెల్లించారు. 2015లో అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత కూడా పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించారు" అని చెప్పారు.

## రంగంలోకి బ్యాంకులు : చిక్కుల్లో అంబానీ




**న్యూఢిల్లీ:** అప్పుల సంక్షోభంలో కూరుకుపోయిన పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి మరోఎదురు దెబ్బ తగిలింది. 717 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.5,354 కోట్లు) విలువైన బాకీలపై మూడు చైనా బ్యాంకుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా బ్యాంకులు ఇప్పుడు అనిల్ అంబానీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్తులను వివరాలను అంచనా వేసేందుకు సిద్ధపడుతున్నాయి. లండన్ కోర్టు ఉత్తర్వుల మేరకు బకాయిల వసూలుకు రంగంలోకి దిగాయి. తమకు రావాల్సిన రుణ బకాయిలకోసం అందుబాటులో ఉన్న చట్టపరమైన అన్నిమార్గాలను ఉపయోగించుకుంటామని ప్రకటించాయి. అయితే ప్రస్తుతం ప్రభుత్వరంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంబానీపై వ్యక్తిగత దివాలా చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో చైనా బ్యాంకుల చర్యలకు అడ్డంకులు తప్పవని భావిస్తున్నారు. అనిల్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) అంబానీ పర్సనల్ గ్యారంటీతో, చైనాకు చెందిన మూడు బ్యాంకుల నుంచి 2012లో 925 మిలియన్ డాలర్ల రుణం తీసుకుంది. కానీ దివాలాతీసిన ఆర్‌కామ్ ఈ రుణాన్ని పూర్తిగా చెల్లించడంలో విఫలమైంది. దీంతో ఈ బకాయిల వసూలు కోసం కోర్టును ఆశ్రయించగా, చైనా బ్యాంకులకు రూ .5,226 కోట్లు చెల్లించాలని మే 22 న కోర్టు అనిల్ అంబానీని ఆదేశించింది. జూన్ 29 నాటికి, అంబానీ చెల్లించాల్సిన అప్పు 717.67 మిలియన్ డాలర్లకు పెరిగింది. అయితే తన దగ్గర చిల్లిగవ్వలేదనీ, బాకీ చెల్లించే స్తోమత లేదని అంబానీ వాదిస్తున్నారు. కోర్టు ఫీజుల కోసం తనభార్య నగలు అమ్మి, అతి సాధారణ జీవితాన్ని గడుపుతున్నానంటూ తాజాగా వాదించిన సంగతి తెలిసిందే. అయితే అంబానీ వాదనతో విబేధిస్తున్న బ్యాంకులు అప్పులు కట్టాల్సిందేనని స్పష్టం చేశాయి.

## 'ప్రపంచానికి టీకా సహాయం' ఎంతో గర్వకారణం!



**దిల్లీ:** భారత కరోనా టీకా సిద్ధమైతే ప్రపంచదేశాలకు అందించేందుకు సిద్ధమని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇవ్వడం ఎంతో గర్వించదగిన విషయమని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అధార్ పునావాలా అన్నారు. ఐక్యరాజ్యసమితి వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రపంచదేశాలకు మోదీ ఇచ్చిన ఆ హామీపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈమేరకు ఆదివారం ట్విటర్ వేదికగా వెల్లడించారు. 'కరోనా వ్యాక్సిన్ సిద్ధమైతే ప్రపంచ దేశాలకు అందజేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ హామీ ఇవ్వడం భారత్‌కు ఎంతో గర్వకారణం. మీ నాయకత్వానికి, మద్దతుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. దేశం కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలు భారతీయుల అవసరాలు తీర్చగలవని దీంతో స్పష్టమవుతోంది' అని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి వార్షిక సర్వసభ్య సమావేశంలో శనివారం భారత ప్రధాని నరేంద్రమోదీ 23 నిమిషాల పాటు ప్రసంగించిన విషయం తెలిసిందే. కరోనా సంక్షోభ సమయంలోనూ భారత్ 150 దేశాలకు మందుల్ని సరఫరా చేసిందని చెప్పారు. అంతేకాకుండా భారత్‌లో టీకా సిద్ధమైతే కరోనాపై పోరాడేందుకు అందరికీ సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## మారటోరియం వడ్డీ మాఫీ విచారణ వాయిదా



**న్యూఢిల్లీ:** కరోనా వైరస్ నేపథ్యంలో మారటోరియం కాలంలో వడ్డీ మాఫీ అంశంపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. గత విచారణలో కోర్టు కోరిన వివరాలు ఇచ్చేందుకు సొలిసిటరీ జనరల్ తుషార్ మెహతా మరి కొంత సమయం కావాలని కోరారు. రుణాల మారటోరియంకు సంబంధించి కేంద్రం, ఆర్బీఐ తీసుకున్న సమగ్ర వివరాలను సమర్పించాలని జస్టిస్ అశోక్ భూషణ్ ధర్మాసనం ఎస్‌జీని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై కేంద్రం నిర్ణయం తీసుకునే ప్రక్రియ తుదిదశలో ఉందని కోర్టుకు ఎస్‌జీ తెలిపారు. అదేవిధంగా సమగ్ర వివరాలు అందించేందుకు మరికొంత గడువు ఇవ్వాలని కోరారు. కేంద్రానికి గడువు ఇచ్చేందుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు కొనసాగుతాయని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీం కోర్టు అక్టోబర్ 5కి వాయిదా వేసింది.

## టిక్‌టాక్ బ్యాన్ : ట్రంప్‌నకు ఎదురుదెబ్బ




**వాషింగ్టన్ :** చైనా సోషల్ మీడియా యాప్స్ టిక్‌టాక్, వీచాట్ డౌన్‌లోడ్ల నిషేధం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి మరోసారి ఎదురు దెబ్బ తగిలింది. వీచాట్, టిక్‌టాక్‌ను డౌన్‌లోడ్ చేయకుండా నిరోధించే ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు వాషింగ్టన్‌లోని కోర్టు న్యాయమూర్తి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. రాత్రి 11:59 గంటలకు అమలులోకి వస్తుందని తెలిపారు. తాజా ఉత్తర్వులపై టిక్‌టాక్ సంతోషం వ్యక్తం చేసింది. యాపిల్, గూగుల్ స్టోర్లలో నిషేధం అమల్లోకి రాకుండా నిరోధిస్తూ ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు జిల్లా జడ్జి కార్ల్ నికోలస్ వెల్లడించారు. అయితే నవంబర్ 12 నుండి అమల్లోకి రానున్న ఇతర వాణిజ్య శాఖ ఆంక్షలను నిరోధించడానికి నికోలస్ నిరాకరించారు. మరోవైపు ఈ విషయంలో ఒకవైపు చర్చలు జరుగుతుండగా, రాత్రికి రాత్రికి టిక్‌టాక్ డౌన్‌లోడ్‌లపై నిషేధం ఎలా విధిస్తారంటూ ఆదివారం నాటి విచారణలో టిక్‌టాక్ తరపు న్యాయవాది జాన్ ఈ హాల్ వాదించారు. భద్రత, గోప్యత ఆందోళన నేపథ్యంలో అమెరికా టిక్‌టాక్, వీచాట్ యాప్‌లను ట్రంప్ నిషేధం విధించింది. ఇందులో భాగంగా ట్రంప్ నిర్ణయంపై వాషింగ్టన్‌లోని ఫెడరల్ కోర్టులో పిటిషన్ వేశాయి. ట్రంప్ తన రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పరిధులు దాటి టిక్‌టాక్‌ను బ్యాన్ చేశారని ఆరోపించాయి. భద్రత, గోప్యత విషయంలో పౌరుల ప్రయోజనాలను కాపాడుతున్నామన్న తమ ఆధారాలను పరిగణనలోకి తీసుకోలేదని వాదిస్తున్నాయి. కాగా చైనా యాప్స్ నిషేధానికి సంబంధించి ట్రంప్ ప్రయత్నాలకు వ్యతిరేకంగా కోర్టులు ఆదేశాలివ్వడం ఇది రెండవసారి. గతవారం వీచాట్ నిషేధానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ పై కాలిఫోర్నియా కోర్టు సానుకూలంగా స్పందించిన సంగతి తెలిసిందే.




## భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### అధ్యక్షులు మజ్జి ఆది బాబు




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** విజయనగరం టౌన్ భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్(ఏ ఐ టి యు సి) జిల్లా అధ్యక్షులు మజ్జి ఆది బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం డిఆర్ఓ గణపతిరావుకు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మజ్జి ఆది బాబు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు కరోనా సమయంలో పనిలేని కాలానికి పదివేల రూపాయలు చెల్లించాలన్నారు సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే తిరిగి బోర్డు కు చెల్లించే విధంగా చూడాలన్నారు రెన్యువల్ రిజిస్ట్రేషన్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలియజేశారు ఇళ్ల స్థలాలు ,వడ్డీలేని రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు ఇసుక పాత విధానాన్నే అమలు చేయాలన్నారు ఇసుక కొరత కారణంగా ప్రస్తుతం భవన నిర్మాణ కార్మికులు అంతా వారి కుటుంబాలతో రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందన్నారు వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చూడాలన్నారు ఈ కార్యక్రమంలో కరోతు సూరి నాయుడు, ఆల్తి చిన మారయ్య, బి లక్ష్మణ్ నాయుడు, ఎం అప్పలనాయుడు కార్మికులు పాల్గొన్నారు.

## జాషువా అజరామర విశ్వనరుడే: భీశెట్టి




**పూసపాటిరేగ, వార్తావళి, సెప్టెంబర్ 28 :** జాషువా కవిత్వం ఆయన గుండెల్లో పెల్లుబికివచ్చి తరతరాల దుఃఖాన్ని,కన్నీటి గాధలను వెల్లడిస్తుందని,వక వంక దారిద్ర్యం,మరోవైపున అస్పృశ్యత జాషువాని వెక్కిరిస్తుంటే వెరవక ధైర్యంతో మట్టిపొరలను చీల్చి సాహితీ క్షేత్రంలో పసిడి పండించిన గొప్ప కృషీవలుడని భీశెట్టి ఫౌండేషన్ చైర్మన్ భీశెట్టి బాబ్జి అన్నారు, మంగళవారం అట్టాడలోని బిఎన్ఆర్ అశ్రమం లో గుర్రం జాషువా 125 వ జయంతి ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జాషువా చిత్రపటంవద్ద జ్యోతిని వెలిగించిన అనంతరం మాట్లాడుతూ జాషువా అందరిలా అనుకరణ పరమైన కవితా స్రవంతిలో కొట్టుకుపోకుండా తన రచనలతో స్వతంత్రమైన ప్రత్యేకత నిలబెట్టుకున్నారని జాషువా పద్యకవిగా ఆధునీకత పాటించారని,రాజదండం కన్నా కవి కలం మిన్న అనే అభిప్రాయంని జాషువా రుజువుచేశారని అతని కవిత్వంలో ప్రశ్నించే చైతన్యం,బాధిత పక్షపాత వైఖరి ఈ తరం రచయితలకు దారి చూపిందని భీశెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్రమ నిర్వహణ కమిటీ సభ్యులు జామి ఎర్నిబాబు, ఆళ్ల సుదీర్ కుమార్, సతీష్, బసవ సత్యనారాయణ, రెడ్డిపల్లి వెంకట్రావు, నమ్మి శ్రీనివాస్,పిల్లేడ భార్గవి, భవాని, మానస,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసీ పోరాటం

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుగత అశోక్




**కొత్తవలస, వార్తావళి, సెప్టెంబర్ 28 :** కేంద్రం లో మోడీ అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలకు ఇచ్చిన పులుపులో భాగంగా సోమ వారం ఉదయం జిల్లా కేంద్రంలో లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డుపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చడం జరి గింది. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి బుగత అశోక్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో హిట్లర్ వారసత్వాన్ని పునికిపుచ్చు కొని పాలన కొనసాగిస్తు ఆదాని, అంబానీ ల్లాంటి కార్పొరేట్ల జపంలో తరించిపోతు దేశంలో ప్రజా, కార్మిక, రైతు లకు అనుకూలమైన చట్టాలను పార్లమెంట్, రాజ్యసభల నిబంధనాలకి తిలోదకలిస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగలోకి తొక్కి కార్పొరేట్ అనుకూల చట్టాలుగా మార్పులు చేస్తున్న మోడీ చాలా నియంతృత్వంగా పాలన సాగిస్తున్నారు. ఇటీవల జరిగిన వర్షాకాల పార్లమెంట్, రాజ్యసభ సమావేశాల్లో అప్రజా స్వామికంగా వందల ఏళ్ళ క్రితం కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న 44 ప్రధాన కార్మిక చట్టాలను 4 బార్ కోడ్లుగా మార్పులు చేయడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. రంగ రాజు, ఉపాధ్యక్షుడు టి.జీవన్, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట అప్పన్న, ఎ. రాములు, అప్పురుబోతు జగన్నాధం పాల్గొన్నారు.

## భయమెరుగని భారతీయుడు భగత్ సింగ్: టీ. జీవన్



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** భగత్ సింగ్ ఆశయాలు కోసం, ఉపాధి, ఉద్యోగాల కోసం యువత పోరాడాలని, అఖిలభారత యువజన సమాక్య జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. జీవన్ పిలుపునిచ్చారు, విప్లవ వీర కిశోరం, సాహిద్ భగత్ సింగ్ 114వ జయంతి వేడుకలు సిపిఐ పార్టీ ఆవరణలో జరిగాయి, భగత్ సింగ్ జన్మదిన సూచికగా ఏ ఐ వై ఎఫ్ మాజీ నాయకులు అప్పారబోతు జగన్నాధం కేకు కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.రంగరాజు పూలమాలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టీ. జీవన్ మీడియాతో మాట్లాడుతూ, విప్లవ వీర కిశోరం, యువతకు స్ఫూర్తి ప్రదాత, స్వతంత్ర సమర యోధుడు షహీద్ భగత్ సింగ్ భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు, సమ సమాజం నిర్మాణం కొరకు, నవభారత నిర్మాణం కొరకు స్వతంత్ర పోరాటంలో చిన్నతనములో ఉరికిన నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సమైక్య జిల్లా నాయకులు గేదెల లక్ష్మణరావు, నారాయణ రావు, వెంకటరమణ, యశ్వంత్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకొని, మానసిక క్షోభకు గురై ఆత్మ హత్యలు గురవుతున్న సందర్భంలో అటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కస్టమర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయుకులు పి. కామేశ్వరరావు ఆదేశం మేరకు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ అస్సోసియేషన్ జిల్లా నాయకులతో వెళ్లి విజయనగరం తహశీల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాతో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో రాష్ట్ర వ్యాపితముగా అనేకమైన ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టీ. జీవన్, అస్సోసియేషన్ జిల్లా నాయుకులు ఎమ్ శ్రీనివాస్, ఆనందరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ జలకళ ప్రారంభ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ హరి జవహర్ లాల్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు సంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, జేసీ జె.వెంకటరావు తదితరులు.

**– వార్తావళి, జియ్యమ్మవలస**

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి





**సాలూరు, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 113వ జయంతి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ భగత్ సింగ్ ఆశయాలతో నడుస్తుందని దేశవ్యాప్త విద్యా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి రాము, కే సతీష్, సునీల్ కుమార్, హరీష్ ,భరత్ ,చిన్న బాబు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అభ్యుదయ కవి రెడ్డి శంకరరావుకి జాషువా పురస్కారం



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ప్రముఖ కవి గబ్బిలం రచయత పద్మ శ్రీ గుర్రం జాషువా గారి జయంతి సందర్భంగా విజయవాడలో 2019లో జరిగిన రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో పాల్గొన్న విజయనగరం జిల్లా కవి.. రచయత.. సాహితీ స్రవంతి సభ్యుడు రెడ్డి శంకరరావు కి జాషువా పురస్కార బహుమతిని నిర్వాహుకలు అందజేశారు.. ఈసందర్భంగా సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి వరప్రసాద్. కవి అనిల్ డానీ అభినందించారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** రింగ్ రోడ్ శ్రీకల్యాణవెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమ వారం జరిగిన పుష్పయాగంతో వైభవంగా ముగిసాయి. ఉద యం శ్రీ స్వామివారికి తోమాల సేవ నిర్వహించారు. గత వారం రోజులుగా శ్రీ శ్రీనివాస సేవా సంఘం అధ్యక్ష. కార్యద ర్శులు పిళ్ళావిజయకుమార్. చెరుకూరిశ్రీధర్ పర్యవేక్షణలో పీసపాటిసంపత్ కుమారా చార్యులు ఆధ్వర్యంలో ప్రతిరోజు శ్రీస్వామివిరికి విశేష వాహన సేవలు. రథోత్సవం నిర్వహించారు. మహిళలు వైభవ శ్రీనివాస వ్రతం ఆచరించుకున్నారు.

## పి.ఎం.ఇ.జికు దరఖాస్తు చేసుకోండి జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ప్రధానమంత్రి ఎంప్లాయి మెంట్ జనరేషన్ పథకం (పి.ఎం.ఇ.జి)క్రింద అర్హులైన నిరుద్యోగుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లాలో 18 ఏళ్లు వయస్సు నిండి, కనీసం 8వ తరగతి పాసైన నిరుద్యోగులు పి.ఎం.ఇ.జికు అర్హులని తెలిపారు. జిల్లాలో పరిశ్రమ మరియు సేవా పథకాలు స్థాపించుటకు దరఖాస్తు లను డిఐసి/ కెవిఐసి / కెవిఐబి ద్వారా www.kviconline. gov.in వెబ్ సైట్ నందు సమర్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ప్రతి నెల వచ్చిన దరఖాస్తులను ఎంపిక చేసి సంబంధిత బ్యాంకులకు సిఫారసు చేయబడుతుందని ఆయన తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడం తెలియని అభ్యర్థులు జిల్లా పరిశ్రమల కేంద్రమును సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## శ్రీనివాసరావు మృతి తీరని లోటు : మధిర రాంబాబు



**ఎస్కోట, వార్తావళి, సెప్టెంబర్ 28 :** అంబేద్కర్ ఇండియన్ మిషన్ విజయనగరం జిల్లా కన్వీనర్ తెరుపల్లి శ్రీనివాసరావు అకాల మరణం అంబే ద్కర్ ఇండియన్ మిషన్ విజయనగరం జిల్లా కమి టీకు తీరని లోటు అని అంబేద్కర్ ఇండియన్ మిషన్ రాష్ట్ర నాయకులు మధిర రాంబాబు అన్నారు. అంబేద్కర్ ఇండియన్ మిషన్ జోనల్ ఇంచార్జి అప్పారావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన శ్రీనివాస్ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాంబాబు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని జిల్లాలోని మారుమూల గ్రామాలకు కూడా చేరవేయడంలో శ్రీనివాసరావు ఎనలేని కృషి చేశారని అలాంటి వ్యక్తి అకాల మరణం తీరని లోటన్నారు.పని పట్ల నిబద్ధత, నీతీ,నిజాయితీ కలిగిన శ్రీనివాసరావు లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని,అలాంటి వ్యక్తి హఠాన్మరణం చెందటం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో శ్రీనివాసరావు కుటుంబానికి అంబేద్కర్ ఇండియన్ మిషన్ అన్ని విధాలుగా సహాయకారిగా ఉంటుందన్నారు. వారి పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ద కనబరు స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాన రాంబాబు, కెల్ల.భీమా రావు, రెట్టింగి శంకర్రావు,డి. గౌరి గంద్రేటి గణేష్,లోపింటి లక్ష్మణ రావు,గండిపల్లి మహేంద్ర, బి.వి.రమణ,ఆదపాక సూరిబాబు,పండ్రింకి సూరిబాబు, వివిధ సంఘాల నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు, శ్రీనివాసరావు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి 136 వినతులు

### జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** స్పందన కార్యక్రమానికి 136 వినతులు వచ్చినట్లు జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో రెవిన్యూ శాఖకు చెందినవి 36 కాగా, పౌర సరఫరాల శాఖకు సంబంధించినవి 16 మరియు ఇతర శాఖలకు సంబంధించిన వినతులు 84 వచ్చినట్లు డి.ఆర్.ఓ. తెలి పారు. కరోనా నేపథ్యంలో ప్రజలు జిల్లా ప్రధాన కేంద్రానికి రాకుండా ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా వినతులు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఫోన్ చేసి 136 మంది తమ ఫిర్యాదులను తెలియ జేసారని చెప్పారు. శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా రోడ్ నుండి సి.హెచ్.సూర్యారావు ఫోన్ చేసి మాట్లాడుతూ తాను జగనన్న చోదోడు పథకా నికి దరఖాస్తు చేసానని, తనకు ఇంత వరకు సదరు పథకం అందలేదని, సత్వరమే తనకు సదరు పథకాన్ని అందించి ఆదుకోవాలని ఫిర్యాదు చేసారు. పలాస మండలం హిమగిరి గ్రామం నుండి సవరాయి బరి మాట్లాడుతూ తనకు రెండు కాళ్ళు పనిచేయడం లేనందున తనకు ట్రైసైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ డి.అప్పారావు, గ్రీవియన్స్ సెల్ సూపరెంటెండెంట్ భాస్కర రావు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్లాస్మా దానం




**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** రేగిడి మండలం పనసలవలస యువజన సంఘం సభ్యులు డబ్బాడ రామినాయుడు ,కురమాన వేణు లు ఈరోజు ప్లాస్మా దానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ జగన్మోహన్ రావు వీరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జే. నివాస్ ఐఎఎస్ వారి సహాయ సహకారాలతో శ్రీకాకుళం పట్టణం నందు రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి వారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రాథమిక పరీక్షలన్నీ చేయించుకొని అర్హత సాధించిన పిమ్మట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్లాస్మా దానం చేశారు.కరోనా బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారందరకీ మనం ప్లాస్మా దానం చేయటం ద్వారా వారికి ప్లాస్మా ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఇలా ప్లాస్మా దానం చేయటం చాలా ఆనందంగా ఉందని ప్లాస్మా దాతలు తెలిపారు. కోవిడ్ బారిన పడి కోల్కొని అవకాశం ఉన్న ప్రతీ ఒక్కరు ప్లాస్మా దానం చేసి పేద ప్రజలకు ఆసరాగాలి నిలవాలని విజ్ఞప్తి చేశారు. కరోనా బారినపడి తిరిగి ఆరోగ్యవంతులుగా ఉన్న 18 సంవత్సరం నుండి 50 సంవత్సరాల వారు ఇలా ప్లాస్మా దానం చేయవచ్చు. ఈ ప్లాస్మా దానం కార్యక్రమంలో లిరెడ్ క్రాస్ సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీ పెంకి చైతన్య కుమార్, జిల్లా యువజన నాయకులు కడగల నాగరాజు,కొత్త సాయి ప్రశాంత్ కుమార్, మేనేజర్ కె.సునీల్,పిన్నింటి వెంకటేష్, కె.సత్యనారాయణ, బి.శ్రీధర్ గారు,విజయ్ బాబులి తదితరులు పాల్గొన్నారు. లిరాజాం ప్రాంతం నుండి కోవిడ్లి వచ్చినవాళ్ళు అవకాశం ఉన్న ప్రతీ ఒక్కరూ ప్లాస్మా దానం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## సివిల్ సప్లై కళాసీల సమస్యలు పరిష్కరించాలి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని, లేని నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏపీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కామేశ్వరరావు ఆదేశం మేరకు అక్టోబర్ 5 నుండి రాష్ట్ర వ్యాపితముగా సివిల్ సప్లై హమాలీలు నిరవధిక సమ్మె నోటీసు విజయనగరం డి.ఎం కు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుగత అశోక్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టీ. జీవన్, మేస్త్రి తాతా నాయుడు, గోపి హమాలీల తో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా మీడియాతో మాట్లాడుతూ ఎగ్రిమెంట్ కాలము ముగిసి 9నెలలు గడిచినప్పటికీ నూతన వేతన ఒప్పందం చేయకుండా ఏపీ సివిల్ సప్లై రాష్ట్ర మేనేజ్ మెంట్ కాలయాపన చేయడం మంచిది కాదన్నారుకరోనా లాక్ డౌన్ నేపధ్యములో రెడ్ జోన్ ఏరియాలు సైతం ప్రభుత్వ రేషన్ ను ప్రాణాలను పనముగా పెట్టి లోడింగ్ –అన్ లోడింగ్ చేసే హమాలీలను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు,అలాగే ఇంతవరకు జరిగిన ఎగ్రిమెంట్ లో హమాలీలకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో చెప్పకుండా రహస్యం చేయడం మంచిదికాదున్నారు, ఎగ్రిమెంట్ చేయాలనీ అన్ని మండల స్టాక్ పాయింట్ వద్ద స్థానిక అధికారులకు అర్జీలు ఇవ్వడం, రెండురోజులపాటు ఆగస్టు 26,27తేదీలలో నల్లరిబ్బన్లు తో నిరసనలు తెలియజేయడం జరిగింది అన్నారు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, స్పందించి నూతన వేతన ఒప్పందం చేయాలనీ లేనియెడల అక్టోబర్ 5వ తేదీ నుండి నిరవధిక దీక్షకు పూనుకుంటామని అన్నారు.



తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు గా నియమించిన సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం టీడీపీ ఇంచార్జ్ శ్రీ బొబ్బిలి చిరంజీవులు గారు, విజయనగరం టీడీపీ ఇంచార్జ్ అదితి గజపతిరాజు గారు పాల్గొన్నారు.

**– – వార్తావళి, జియ్యమ్మవలస**

# సంపాదకీయం

## మానసిక ఒత్తిడి

సెట్ పరీక్షల్లో ర్యాంకులు రాకపోతే గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే వారు. ఇప్పుడు నీట్ (నేషనల్ ఎల్జిబిలిటీ టెస్ట్ పరీక్షల్లో కూడా అదే పరిస్థితి పున ఎం రావృతం కావడం దురదృష్టకరం. పోటీ పరీక్షలు ఎప్పుడూ విద్యార్థినీ విద్యార్థు లకు తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తాయి. తల్లి తండ్రులు ఆశలు, అంచనాలు కూడా వారిలో ఒత్తిడిని పెంచుతాయి. తమిళనాడులో నీట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్న ఘటన టాలీవుడ్ అగ్రనటుడు సూర్యను విచలితుణ్ణి చేసింది. నీట్, జేఈఈ పరీక్షలను వాయిదా వేయా లని జాతీయ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ నేతృత్వంలో పలువురు నాయకులు కేంద్రాన్ని కోరారు. అయితే, ఈ పరీక్షలను ప్రకటించిన తేదీల్లో నిర్వహించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించిం ది. సుప్రీంకోర్టు ఆదేశంపై తమిళ హీరో సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన మెడకు చుట్టుకున్నాయి. కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. సుప్రసిద్ధ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఇటీవల సుప్రీంకోర్టున్యాయమూర్తులపై చేసిన ఆరోపణలకు తీవ్రంగా స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు శిక్ష విధించింది. దేశంలోని న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు ఒక రూపాయి కట్టాలని నామమాత్రపు శిక్షను విధించింది. సూర్య విషయంలో ఏంజరుగుతుందో వేచి చూడాలి. కాగా,నీట్ పరీక్ష కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఎన్ని కష్టాలు పడినా సకాలంలో పరీక్షలకు హాజరు కాలేకపోయిన వారి వెతలు వెలుగులోకి వస్తున్నాయి. బీహార్‌లో ఒక విద్యార్థి 700 కిలోమీటర్లు ఎక్కడా ఆగకుండా 24 గంటలు పైగా ప్రయాణం చేసినా సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోలేకపోయాడు, పది నిమిషాలు ఆలస్యంగా చేరుకోవడం వల్ల అతడికి ఆ అవకాశం దక్కలేదు. ఇలాంటి వెలుగుచూడని ఘటనలు ఎన్నో ఉంటాయి. ప్రతిష్టాత్మకంగా భావించడం వల్లనే తల్లితండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షల కోసం ఒత్తిడికి లోనవు తున్నారు. తమ పిల్లలను డాక్టర్లుగానో, ఇంజనీర్లగానో చూడాలన్న కోర్కె తల్లితండ్రుల్లో ఉండటంలో తప్పులేదు. కానీ, పిల్లల మీద మానసికమైన ఒత్తిడి పెరిగేట్టు చేయడం వల్ల దుష్పరిణామాలే ఎక్కువ. విద్యార్థినీ విద్యార్థుల్లో కూడా ప్రవేశపరీక్షలపై శ్రద్ధ అవసరమే కానీ, ఆ పరీక్షల్లో ఉత్తీర్ణత చెందకపోతే జీవితం వృథా అనే భావనకు లోనుకారాదు. తల్లితండ్రులు ఈ విషయంలో వారికి భరోసా ఇవ్వాలి. ఈ పరీక్షకాకపోతే మరో పరీక్ష రాసి ఉత్తమ ఫలితాన్ని సాధించవచ్చని పిల్లలకు ధైర్యంచెప్పాలి. కరోనా వ్యాప్తి కారణంగా మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో విద్యాసంవత్సరం దెబ్బతింది. పబ్లిక్ పరీక్షలు రాయకపోయినా ఉత్తీర్ణులైనట్టు ప్రకటించారు. అయితే, డిగ్రీ పరీక్షల విషయంలో సుప్రీంకోర్టు పరీక్షలు జరిపించి తీరాల్సిందేనని ఆదేశించింది. కొత్త విద్యాసంవత్సరం నెలలు గడుస్తున్నా, తరగతులకు విద్యార్థులు హాజ రుకాలేని దుస్థితి ఏర్పడింది. విద్యాసంవత్సరం వృథా కాకుండా కొన్ని కార్పొరేట్ స్కూల్స్ లో ఆన్లైన తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా ప్రభావం ఏ తీరులో ఉందో విద్యార్థులు కూడా ప్రసార, ప్రచార సాధనాల ద్వారా తెలుసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితులు అసాధారణమైనవనే విషయాన్ని విద్యార్థులు గ్రహించాలి. ప్రవేశ పరీక్షలకు హాజరుకాలేకపోయామనో, ఫెయిల్ అయ్యామనో ఆత్మహత్యలకు పాల్పడటం విజ్ఞత కాదు. పైగా ఇది వారి అసమర్ధత వల్ల ఏర్పడిన పరిస్థితి కాదని గ్రహించాలి. నీట్ పరీక్షలు కొత్తగా ప్రవేశపెట్టినవి. ఇవి ఇంకా మన విద్యార్థినీ విద్యార్థులకు అలవాటుకాలేదు. నిబంధనల్లో పెద్దగా తేడాలేకపోయినా, కొత్త పరీక్ష కదా ఎలా ఉంటుందోనన్న ఆందోళన విద్యార్థినీ విద్యార్థుల్లో ఉండటం సహజం. అంతమాత్రాన ప్రాణాలు తీసుకోవల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కూడా ఈ పరీక్షలకు హాజరయ్యే వారు ఖచ్చితంగా నిర్దేశిత వేళలకు అందుకోక పోయినా, ఉదార వైఖరిని ప్రదర్శించాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం అనే ప్రకటనలు విద్యార్థుల్లో ఆందోళనను అధికం చేస్తాయి. అన్ని పరీక్షలు ఒకటేనన్న భావన, ధైర్యం విద్యార్థుల్లో కలిగించాలి.

## సెప్టెంబర్ 29 భౌతిక శాస్త్రానికి పితృతుల్యుడు ఎన్‌రికో ఫెర్మి జననం

**1901 : కేంద్రక భౌతిక శాస్త్రానికి పితృతుల్యుడు ఎన్ రికో ఫెర్మి జననం (మ.1954).**
**1932 : భారతీయ నటుడు, దర్శకుడు, నిర్మాత మెహమూద్ జననం (మ.2004).**
**1934 : వెస్టిండీస్ కు చెందిన ప్రముఖ మాజీ క్రికెట్ క్రీడాకారుడు లాన్స్ గిబ్స్ జననం.**
**2008 : హైదరాబాదు నగరానికి చెందిన ఎం.ఐ.ఎం పార్టీ నాయకుడు సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ మరణం (జ.1931).**
**2008 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా, కులనిర్మూలన సంఘ అధ్యక్షునిగా పనిచేసిన జాగర్లమూడి వీరాస్వామి మరణం (జ.1919).**
**2008 : తెలుగు కవి, విమర్శకుడు మరియు విద్యావేత్త పేర్వారం జగన్నాథం మరణం (జ.1934)**

కేంద్రక భౌతిక శాస్త్రం (నూక్లియర్ ఫిజిక్స్)కు పితృతుల్యుడు ఎన్ రికో ఫెర్మి అని ఎంతో మంది చెబుతూ ఉంటారు. ఈ మాటలు అక్షర సత్యాలు. శృంఖల రసాయన చర్యల గురించి మొదటిసారిగా చెప్పినవాడు ఫెర్మియే అని అంగీకరింపక తప్పదు. ఎన్ రికో ఫెర్మి (29 సెప్టెంబరు 1901 – 1954 నవంబరు 28) ఇటాలియన్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త, ప్రయోగాత్మక భౌతిక శాస్త్రవేత్త. ఈయన "చికాగో పైల్-1", "మొదటి నూక్లియర్ రియాక్టర్" వంటి వాటిని అభివృద్ధికి కృషిచేశారు. ఈయన తన సేవలను "క్వాంటం సిద్ధాంతం", సాంఖ్యక గతిశాస్త్రం లలో వినియోగించాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త రాబర్ట్ ఓప్పెంహైమర్తో కలిసి ఈయన "ఆటం బాంబు" పితామహుడుగా పిలువబడ్డాడు. అణుశక్తికి సంబంధించిన అనేక పేటెంట్లు పొందాడు. ఈయన 1938లో ప్రేరిత రేడియోధార్మికత, ట్రాన్సురేనిక్ మూలకాలు కనుగొన్నందుకు గాను భౌతిక శాస్త్రమందు నోబెల్ బహుమతి పొందాడు. ఈ భౌతిక శాస్త్రవేత్త జన్మస్థలం రోమ్ మహానగరం. విద్యార్థి దశ నుంచీ ఈయన చాలా చురుకైన వాడు. 21 యేండ్ల వయస్సులోనే పీసా యూనివర్శిటీ నుంచి ఎక్స్-కిరణాల విభాగం నుంచి ఈయన పి.హెచ్.డి పట్టా పొందడం ఎంత యినా ఆశ్చర్యకరం. 1927 లో రోమ్ విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్రంలో ఉపన్యాసకునిగా ఫెర్మి సరికొత్త జీవితం ప్రారంభమైనది. 1929 నాటికే ఆయన తెలివితేటల కారణంగా ఇటాలియన్ అకాడమీకి సభ్యుడు కాగలిగాడు. ఇది చాల అరుదైన గౌరవ ప్రథమైన విషయమని చెప్పాలి. 1934 లో దాదాపు పదేళ్ళ పరిశోధనల తరువాత – భౌతి శాస్త్రాన్ని మలుపు తిప్పే అంశాలను ఫెర్మి వెల్లడించాడు. ఒక మూలకం నెమ్మదిగా ప్రయాణిస్తున్న న్యూట్రాన్ చేత తాడనం చెందినప్పుడు ఆ మూలకం రేడియో ధార్మికతను ప్రదర్శిస్తుంది. ఈ ప్రక్రియలో ఈ మూలకం మరో మూలకంగా కూడా పరివర్తన చెందుతుంది. ఈ ఆవిష్కరణ



నూక్లియర్ ఫిజిక్స్ కు బీజాల వంటివని ఎవరైనా ఆమోదిస్తారు. అంతే కాదు, 1933 లో ఫెర్మి "న్యూట్రినో" అనే కీలక పరమాణు కణాన్ని కనుగొన్నాడు. న్యూట్రాన్ల చేత పరమాణువులను తాడనాలకు గురిచేసి ఈయన 80 దాకా కృత్రిమ పరమాణు కేంద్ర కాలను ఉత్పత్తి చేయగలిగాడు. ఆ కాలం నాటికి ఇటలీ బాగా సంక్షోభంలో ఉంది. ముస్సోలిని నియంతృత్వం విజృంభిస్తూ ఉండేది. ఈ కారణంగా ఫెర్మి అమెరికా వెళ్లిపోయాడు. 1938 లో ఈయనకు నోబెల్ బహుమతి లభ్యమైనది. కాగా 1939 లో కొలంబియా యూనివర్శిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా నియమించబడ్డాడు. 1944లో అమెరికా పౌరునిగా నమోదయ్యాడు. ఎన్ రికో ఫెర్మికి తన పరిశోధనలే లోకం. ఆయన ప్రయోగాలు చేసేటప్పుడు ఎంతగానో అంకితమైపోయేవాడు. ఒకసారి ప్రయోగం కోసం ఒక పరికరాన్ని ఫెర్మి తన గదిలోకి తీసుకుని వస్తున్నాడు. ఇంతలో ఎవరో కొత్త వ్యక్తి ఆయనకు ఎదురయ్యాడు. ప్రొఫెసర్ ఫెర్మిని కలుసుకోవటం కోసం వచ్చానని చెప్పాడు. "అలాగే! కాస్సేపు ఇక్కడే కూర్చోండి కొంచెం సేపట్లో ప్రొఫెసర్ ఫెర్మిని మీదగ్గరికి పంపుతాను" అని చెప్పి గదిలోకి వెళ్ళిపోయాడు ఫెర్మి. ఇంతటి మేధావి కేవలం 53 యేండ్ల వయస్సులోనే మరణించటం విచారాన్ని కలిగించే విషయం.


## పత్రం పుష్పం పవిత్ర మనసు



'నిర్మలమైన మనస్సుతో భక్తుడు సమర్పించే పత్రం, పుష్పం, ఫలం, జలం నాకు అత్యంత ప్రీతికరమైనవి'. ఇవి ఉన్నా, లేకున్నా ప్రత్యేకించి భగవదారా ధనకు 'పవిత్రమైన మనసు' ప్రధానం. ఆఖరికి 'అన్ని విధాలైన పత్ర పుష్పాలు లభించనప్పుడు మరే అనుకూలమైన, నిషిద్ధం కాని పుష్పాలతోనైనా పూజించ వచ్చు' అని 'తత్వసాగర సంహిత' పేర్కొన్నది. అయితే, అన్నీ అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రం కచ్చితమైన నియమాలను విధిగా పాటించాలి. ఏయే దేవతకు ఏయే పుష్పం, పత్రం నిషేధమో శాస్త్రాలు చాలా స్పష్టంగా పేర్కొన్నాయి. తమల పత్రాలతో పూజ సరస్వతికి, మొగలి-కొడిశె పుష్పారాధన శివునికి నిషేధం. భైరవునికి జిల్లేడు, ఉమ్మెత్త నిషేధాలు. దుర్గాదేవికి గరికపూజ పనికిరాదు. అలాగే, జిల్లేడు, గన్నేరు పుష్పాలు శ్రీదేవికి నిషేధమనీ శాస్త్రాలు చెబుతున్నాయి. నిత్యమల్లి, ఎర్రగన్నేరు, మంకెనపూలు, పారిజాతాలు, కనకాంబరాలు, మందా రం, నందివర్ధనం, కలువపూలు, చేమంతి లాంటి కొన్ని పుష్పాలు సర్వదేవతా ర్చనకు పవిత్రం. ఇవిగాక ఒక్కో దేవతను ఆరాధించడానికి ఒక్కో విధమైన పత్ర-పుష్పాలు విహితమైనవిగా ఉన్నాయి. విఘ్నేశ్వరునికి ఒక్క తులసి తప్ప అన్ని రకాల పత్రాలూ ఇష్టమే. తెల్ల జిల్లేడు పూలు, గరిక అన్నిటికన్నా ఆయనకు అత్యంత ప్రీతికరం. తులసిదళాలు కూడా 'వినాయక చతుర్థి' పండుగ రోజు ఉపయోగించవచ్చు. అదే దేవీపూజకు అర్క (జిల్లేడు) నిషిద్ధమని 'భవిష్య పురాణం' పేర్కొన్నది. శివునికి పనికివచ్చే పూలన్నీ దేవీపూజకూ అనుకూలమే. ప్రత్యేకించి ఎరుపు, తెలుపు రంగుల పుష్పాలన్నిటితో సహా ఉత్తరేణి పత్రం శివపార్వతుల ఆరాధనకు ఎంతో ప్రీతికరం. గాయత్రీదేవి కృపకు పాత్రులం కావాలంటే మల్లిక, మందార, కదంబ, చంపక, గరికతో ఆరాధన శ్రేష్ఠమని శాస్త్రాలు చెప్పాయి. శ్రీచక్రాన్ని ఆరాధించేవారు తామర, తులసిదళాలు, మల్లె, గులాబీలు, జాజి, గన్నేరు పుష్పాలతో అర్చిస్తే అమ్మ దయను సులువుగా పొంద వచ్చు. 'శివతత్త్వ సారం' ప్రకారం ఒక్క మొగలిపూవు తప్ప, సాధారణంగా విష్ణుపూజకు అనుకూలమైన అన్ని పత్ర పుష్పాలూ శివునికీ విహితాలే. గన్నేరు, మందారం, గులాబీ, కలువ లాంటి అనేక పుష్పాలు, జమ్మి, జిల్లేడు, తులసి, బిల్వం మొదలైన పత్రాలు శివపూజకు అత్యంత శ్రేష్ఠం. మొల్ల, అడవి మొల్ల, దానిమ్మ, ముండ్లు కలిగిన పత్రాలు శివార్చనకు పనికిరావు. 'భవిష్య పురాణం'లో చెప్పినట్టు నవగ్రహాలలో ఒక్కో గ్రహానికి ఒక్కో పుష్పం ప్రీతికరం. పద్మం గురువునకు, మొల్లపూవు రాహువుకు, జాజిపుష్పాలు శుక్రునికి.. అలాగే, బుధునికి సంపెంగ ఇష్టమైనవి. 'విష్ణు పురాణం'లో వివరించినట్టు తెల్లని సన్నజాజులు, గులాబీ, గన్నేరు, సంపెంగ మొదలైనవి విష్ణువార్చనకు అత్యంత శుభకరం.'స్కంద పురాణం' ప్రకారం విష్ణుపూజలో తులసిదళాలతో చేసే సేవ అన్నిరకాల సుగంధ పుష్పాల కన్నా, ఎన్నో ఆభరణాలకన్నా అత్యంత శ్రేయస్కరం. జిల్లేడు, ఉమ్మెత్త, వెలగ, ఎర్రకాంచనం శ్రీమన్నారాయణునికి నిషిద్ధాలుగా శాస్త్రాలు చెప్పాయి. మానవుడు ఎన్నిరకాల పుష్పాలు, పత్రాలు, ఫలాలతో దేవతార్చనలు చేసినా నిర్మలమైన మనసు, నిష్కల్మషమైన ఆలోచన, నిష్కామమైన క్రియ, సేవాభావం తప్పనిసరి. పవిత్రమైన మనసుతో చేసే పూజలు మాత్రమే సత్వర ఫలితాన్ని అందించి, లోక కళ్యాణానికి ఉపయోగపడతాయి. ధర్మబద్ధమైన సంపాదనతో, కపటం లేని బుద్ధి, విద్వేషం లేని సౌభ్రాతృత్వంతో కూడిన దైవ ఆరాధనలు సర్వసుఖాలను, సకల శుభాలను అందిస్తాయి.

## దశరథుని మరణం భరతుని విషాదం

(నిన్నటి తరువాయి)



పడుకున్నాడో లేదో తండ్రి మరణాన్ని సూచిస్తూ కలగన్నాడతను. దశరథుణ్ణి కింకరులెవరో ఆకాశమార్గంలో తోడుకుని పోతున్నారు. తానెంతగా పిలిచినా తండ్రి పలకడం లేదు. వెను తిరిగి చూడడం లేదు. కలవరపడ్డాడు భరతుడు. లేచి కూర్చున్నాడు. మిగిలిన రాత్రి మరి నిద్రపోలేదు. తెల్లార్లూ మేలుకునే ఉన్నాడతను. తెల్లారిందో లేదో, తాతగారు, తమ్ముడు, మిత్రులందరికీ రాత్రి వచ్చిన తన కల గురించి తెలియజేసి, కన్నీరుపెట్టుకున్నాడు భరతుడు.

**అయోధ్యకు భరతుని రాక: కోరిక తెలిపిన కైక**

గిరివ్రజపురంలో ఆ రాత్రి భరతునికి నిద్ర రాలేదు. ఎందుకో అతనికి అలజడిగా ఉందనిపించింది. తల్పం మీద అటు తిరిగి, ఇటు తిరిగి, ఏ వేళకో నిద్రపోయాడు. ఆ నిద్రలో తండ్రి మరణాన్ని సూచిస్తూ కలగన్నాడతను. తండ్రిని ఎవరో ఆకాశమార్గంలో తోడుకుని పోతున్నారు. తానెంతగా పిలిచినా, వెంటపడినా తండ్రి పట్టించుకోవడం లేదు. కనీసం వెను తిరిగి చూడడం లేదతను. కలవరపడ్డాడు భరతుడు. దిగ్గున లేచి కూర్చున్నాడు. మరి నిద్రపోలేదు. తెల్లార్లూ మేలుకునే ఉన్నాడు. తెల్లారుతూనే తాతగారు, తమ్ముడు, మిత్రులందరికీ రాత్రి తనకి వచ్చిన కల గురించి చెప్పి కన్నీరు పెట్టుకున్నాడు. సరిగ్గా అదే సమయానికి అయోధ్య నుంచి వచ్చిన వేగులు, సభలోనికి ప్రవేశించారు. కేకయరాజుకీ, అతనికి కుమారునికీ నమస్కరించారు. భరతునికి కూడా నమస్కరించి చెప్పారిలా."రాకుమారా! ఆచార్య వసిష్ఠులు మీ కుశలాన్ని అడిగారు. కానుకలుగా మీకు వస్త్రాభరణాలు పంపించారు. అలాగే మీ తాతగారికీ, మామగారికీ కూడా కోట్లకొలదీ సువర్ణాలు పంపించారు."తల వంచుకుని వింటున్నాడు భరతుడు. ఇంకా చెబుతారనుకుంటే అంతటితో ఆగిపోయారు వేగులు. మాటలు వినరాకపోవడంతో తలెత్తి చూశాడు భరతుడు. 'తర్వాత' అని ప్రశ్నిస్తున్నట్టుగా ఉన్నాయి ఆ చూపులు. అది గ్రహించిన వేగులు ఇలా చెప్పారు."అయోధ్యలో మీరు అత్యవసరంగా చేయాల్సిన పని ఒకటి ఉన్నదట! అందుకని, వెంటనే బయల్దేరి రమ్మని వసిష్ఠుల వారి ఆదేశం."మహర్షి వెంటనే బయల్దేరి రమ్మన్నారంటే ఏమై ఉంటుంది? ఆ ఆదేశం వెనుక కారణం ఏమిటి? అన్నది ఆలోచిస్తూనే భరతుడు, అయోధ్య నుంచి వచ్చిన కానుకలను తాతగారికీ, మామగారికీ అంద జేశాడు. తర్వాత వారు అందజేసిన రెండుకోట్ల సువర్ణాలు, రథాలు, ఒంటెలు, మదగజాలు, గుర్రాలు, కంచర గాడిదలు, కంబళ్ళు, వస్త్రాలూ స్వీకరించాడు. తాతగారికీ, మామకీ పాదాభివందనాలు చేసి, తమ్ముడు శత్రుఘ్నునిసహా రథాన్ని అధిరోహించాడు. బయల్దేరాడు అక్కణ్నుంచి. భరత శత్రుఘ్నులకు తోడుగా అశ్వపతి మహారాజూ, అతని కుమారుడూ కొంత దూరం వరకూ వచ్చారు. అక్కణ్ణుంచి వెను తిరుగుతూ, విశ్వాసపాత్రులైన మంత్రులను, మనుమలకు తోడుగా పంపారు. ఆ మంత్రులనూ, పరివారాన్నీ మెల్లగా రమ్మని చెప్పి, తమ్మునిసహా భరతుడు వాయువేగంతో ప్రయాణించాడు. అయోధ్యను చేరుకున్నాడు. వైజయంతం ద్వారం ద్వారా నగరంలోకి ప్రవేశించాడు. ఎప్పటిలా నగరం ఉత్సాహంగా, ఉజ్వలంగా లేదు. నీరసంగా, చీకటి చీకటిగా కనిపించింది. ఎక్కడా మంగళవాద్యాలు లేవు. నృత్యగానాలు లేవు. మూతబడ్డ అంగళ్ళు, ముగ్గులులేని వాకిళ్ళు, పూజలు లేని దేవాలయాలనూ గమనించాడు భరతుడు. శత్రుఘ్నుడు కూడా అది గమనించి, భయం భయంగా అన్నయ్య భరతుని చేయి గట్టిగా పట్టుకున్నాడు. నగర పౌరులు ఎదురై నమస్కరించడం లేదు, తలలు వంచుకుని వెళ్ళిపోతున్నారు. జరగరానిదేదో జరిగిందని గ్రహించాడు భరతుడు. సన్నగా వణికాడు. శత్రుఘ్నుణ్ణి, సుమిత్ర మందిరానికి వెళ్ళమని చెప్పి, తాను తిన్నగా తండ్రి మందిరానికి చేరుకున్నాడు భరతుడు. అక్కడ తండ్రి లేడు. తండ్రిసహా ఉండాల్సిన పరిచారికులు లేరు. మందిరం అంతా శూన్యంగా ఉంది. ఏమైంది? మహారాజు మందిరంలో ఎవరూ లేకపోవడమేమిటి? కలత చెందాడు భరతుడు.

(మిగతా రేపటి సంచికలో)

## గ్యాస్‌ట్రబుల్ ఎందుకు వస్తుందో తెలుసా? కారణాలివే!



ఇప్పుడు మనుషులు ఆరోగ్యంగా ఉన్నాం అని చెప్పడానికే లేదు. ఎవరిని కదిలించినా ఏదొక సమస్య. వయసులో ఉన్నవారిని కదిలిస్తే అంతా బాగానే ఉంది కాని గ్యాస్‌ట్రబుల్ వచ్చింది అంటున్నారు. అసలు గ్యాస్ ట్రబుల్ ఎందుకు వస్తుంది? దానికి కారణం ఏంటి? వస్తే దాని లక్షణాలు ఎలా ఉంటాయి అనే విషయాల గురించి తెలుసుకుందాం.

**కారణం :** సాధారణంగా గ్యాస్ ట్రబుల్ పెద్దవారికి సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రోగనిరోధక శక్తి బలహీన పడటం వల్ల కూడా ఈ సమస్యకు దారితీస్తుంది. సీసం, ఆర్సెనిక్, పాదరసం వంటి భారీ లోహాలతో కలుషితమమైన నీటిని తాగడం వల్ల కూడా గ్యాస్ ట్రబుల్ వచ్చే అవకాశం ఉంది. అసిడిక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా ఇలా జరుగుతుంది. కలుషితమైన సీఫుడ్ తినడం వల్ల కూడా ప్రమాదానికి తీస్తుంది. యాంటాసిడ్లు, కెమోథెరపీ మందులు, యాంటీబ యాటిక్స్, విరేచినాలు వంటి మందులు వాడకం. ఒకవేళ గ్యాస్‌ట్రబుల్ సమస్య ఉన్నట్లయితే కింది సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి.

**లక్షణాలు :** నీటి విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పి, జ్వరం, వికారం, తిమ్మిరి, తలనొప్పి, నిర్జలీకరణం, పొడి చర్మం, తలనొప్పి, దాహం ఈ సమస్య చిన్నపిల్లల్లో ఉన్నట్లయితే టాయిలెట్‌కు తక్కువగా వెళ్తుంటారు. ఎక్కువగా దాహం, నోరు ఎండిపోవడం, చర్మం పొడిబారడం, కడుపు ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాల ద్వారా గ్యాస్‌ట్రబుల్ ఉందని నిర్ధారించి నట్లియితే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం ఉత్తమం.

## 'కఫం' నుంచి విముక్తి పొందడం ఎలా?



వర్షాలు పడుతున్నప్పుడు జలుబు, దగ్గు వంటి సమస్యలు వెంటాడుతూనే ఉంటాయి. జలుబు నుంచి వచ్చే కఫం మరింత వేధిస్తుంది. దీని కారణంగా దగ్గు మరింత ఎక్కువవుతుంది. అంతేకాదు గొంతులో ఏదో అడ్డు పడుతున్నట్లు ఉండడంతో మాట్లాడడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. అ సమస్యలన్నింటికీ కారణమైన కఫాన్ని వదిలించుకోలేమా? ఇంటి చిట్కాలతోనే కఫం నుంచి విముక్తి పొందవచ్చు. అవేంటో తెలుసుకోండి.

**పైనాపిల్:** పైనాపిల్‌ను నాలుగవ వంతు కప్పు నీటిలో కలుపాలి. ఈ రసాన్ని రోజూ తీసుకుంటే కఫం నుంచి విముక్తి పొందవచ్చు. పైనాపిల్ ముక్కలు తిన్నా సరిపోతుంది. రోజుకు ఒకసారి అయినా ఈ రసం తాగితే మేలు.

**బెల్లం** ఉల్లిగడ్డను ముక్కలుగా కట్ చేసి బెల్లం పొడిలో కలుపాలి. తర్వాత ఈ రెండింటినీ కలిపి తినాలి. ఈ మిశ్రమాన్ని రోజూ కొంచెం కొంచెం తిన్నా ఫలితం ఉంటుంది. ఊపిరితిత్తుల నుంచి అవాంఛిత కణాలను బహిష్కరించడానికి బెల్లం ఉపయోగపడుతుంది.

**నిమ్మరసం** ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మరసం వేసి బాగా కలుపాలి. ఇందులో కొంచెం తేనె కలుపాలి. ఈ మిశ్రమాన్ని తాగాలి. ప్రతిరోజూ ఒక గ్లాసు మిశ్రమం తాగితే కఫం నుంచి బయటపడొచ్చు.

**ఉల్లిగడ్డ** ఒక ఉల్లిగడ్డను తీసుకొని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కలను చూర్ణం చేయాలి. ఇందులో అర టేబుల్‌స్పూన్ తేనె వేసి కలుపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకు రెండు, మూడుసార్లు తినాలి. ఇలా చేస్తే చాలు కఫం ఉండమన్నా ఉండదు.


**తేనె** తేనె, మిరియాలు పొడిఈ రెండింటినీ బాగా కలుపాలి. ఈ మిశ్రమాన్ని తరచూ తీసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తే కఫం నుంచి ఉపశమనం పొందవచ్చు. ప్రత్యామ్నాయంగా గోరువెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసుకొని తాగినా సరిపోతుంది.


**పసుపు** ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్, ఒక టీస్పూన్ పసుపు వేసి బాగా కలుపాలి. రుచి కోసం కొంచె తేనె కలుపుకోవచ్చు. ఈ ద్రావణాన్ని రోజూ తాగాలి. వీటి ద్వారా త్వరగా కఫం నుంచి బయట పడొచ్చు.


గొంతులోనపలుకుగొప్పగమకములు!
తూర్పు వెళ్ళురైలుతూగునెంతొ!
గొప్పగాను పలుకు గొప్ప
సంగీతము!
పలుకుబాలు యేగె
పరమపదము!




– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769



# చీరలోనూ అదిరింది

విశాఖపట్నంకు చెందిన పూజిత పొన్నాడ తెలుగు సినిమాల్లో రాణించేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. సాదారణంగా అయితే తెలుగు అమ్మాయిలకు తెలుగులో ఎక్కువ ఆఫర్లు దక్కవు. కాని ఈ అమ్మడు ఉత్తరాది ముద్దుగుమ్మ మాదిరిగా ఉండటంతో పాటు వచ్చిన ప్రతి ఆఫర్ ను వినియోగించుకుని కెరీర్ లో ముందుకు వెళ్తుంది. అందుకే ఈమెకు తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్ మరియు కోలీవుడ్ లో బిజీగా ఉండి కూడా వెబ్ సిరీస్ లను చేస్తున్న ముద్దుగుమ్మ పూజిత పొన్నాడ సోషల్ మీడియాలో కూడా రెగ్యులర్ గా పోస్ట్ లు పెడుతూనే ఉంటుంది. పూజిత పొన్నాడ ఎప్పుడూ మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో చేస్తూ ఉంటుంది. ఈసారి కాస్త విభిన్నంగా అన్నట్లుగా ఉండాలనుకుందో ఏమో కాని బ్లాక్ రెడ్ వైట్ కాంబో చీర కట్టింది. చీర కట్టులోనూ ఎక్స్ పోజ్ చేస్తూ గతంలో ఫొటోలు షేర్ చేసింది. కాని ఈసారి కనీసం నడుము కూడా కనిపించకుండా క్యూట్ ఎక్స్ ప్రెషన్ ఇచ్చింది. అందాలు చూపించకున్నా కూడా చీర కట్టులోనూ పూజిత పొన్నాడ చాలా అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రంగస్థలం చిత్రంలో కీలక పాత్రలో కనిపించిన ఈమె ఆ తర్వాత పలు చిత్రాల్లో ఆఫర్లు దక్కించుకుంది. తెలుగు మరియు తమిళం కలిపి ఈమె వచ్చే ఏడాది నాలుగు అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.






# అదే జరిగితే ఆమె దశ తిరిగినట్టే..

జెంటిల్ మేన్ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన భామ నివేథా థామస్, తన నటనతో, గ్లామర్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. నాని సరసన హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన నివేథా, ఇప్పటి వరకు నానితో మూడు సినిమాలు చేసింది. నటన పరంగా గ్లామర్ పరంగా ఎలాంటి లోపాలు కనిపించని నివేథాకి సరైన అవకాశాలు రాలేవనే చెప్పాలి. లేదంటే ఈ పాటికే స్టార్ హీరోయిన్ అయ్యుండేది. ఎన్టీఆర్ పక్కన జైలవకుశ తప్ప ఆమె కెరీర్లో స్టార్ హీరోతో సినిమా చేయలేదు. ఐతే ప్రస్తుతం ఆ అవకాశం వచ్చినట్టే ఉంది. పవన్ కళ్యాణ్ తో వకీల్ సాబ్ లో కీలక పాత్రలో కనిపిస్తున్న నివేథాకి మరో భారీ బడ్జెట్ చిత్రంలో అవకాశం వచ్చిందని చెప్పుకుంటున్నారు. ప్రభాస్- నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న సైంటిఫిక్ ఫిక్షన్ లో నివేథా థామస్ ని తీసుకుందామని ఆలోచిస్తున్నారట. మొదటి హీరోయిన్ గా దీపికా పదుకునే చేస్తుండగా, సెకండ్ హీరోయిన్ గా నివేథా థామస్ ని తీసుకోవాలని అనుకుంటున్నారట. ఒకవేళదే జరిగితే నివేథా థామస్ కి మంచి అవకాశం లభించినట్టే. ఇప్పటి వరకూ ఒకేలా సాగుతున్న ఆమె కెరీర్ ఒక్కసారిగా పీక్స్ కి వెళ్తుంది. ప్రభాస్ సినిమా అంటే నివేథా నో అనే ఛాన్స్ అస్సలే ఉండదు కాబట్టి నాగ్ అశ్విన్ ఆమెకి అవకాశం ఇస్తాడా లేదా చూడాలి.

# పూజా హెగ్డే రెండు పాత్రల్లో..?



సాహెూ తర్వాత నేషనల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం రాధేశ్యామ్. పూజా హెగ్డే హీరోయిన్ గా కనిపిస్తున్న ఈ సినిమా నుండి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజైన సంగతి తెలిసిందే. 1970ప్రాంతంలో యూరప్ లో సాగే ప్రేమకథగా ఈ చిత్రాన్ని మలుస్తున్నారట. యాభైశాతం షూటింగ్ యూరప్ లోనే చేయాల్సి ఉందట. కరోనా లేకపోయుంటే ఈ పాటికి చిత్ర షూటింగ్ పూర్తయ్యి ఉండేదేమో. ప్రస్తుతం హైదరాబాద్ లో సెట్ వేసి షూటింగ్ చేద్దామని ప్లాన్ వేస్తున్నారు. ఐతే రాధేశ్యామ్ సినిమాలోపూజా హెగ్డే పాత్రపై ఒకానొక వార్త బయటపడింది. క్లాసికల్ డాన్సర్ గా పూజా హెగ్డే కనిపిస్తుందని, సాంప్రదాయ పద్ధతిలో పూజా హెగ్డే లుక్ అదిరిపోతుందని వినబడింది. ఐతే రాధే శ్యామ్ లో పూజా హెగ్డే డ్యుయల్ రోల్ లో కనిపించనుందట. ఈ మేరకు అధికారిక సమాచారం రానప్పటికీ ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఒక పాత్రలో డాన్సర్ గా కనిపిస్తే, మరో పాత్రలో ఎలా కనిపించనుందనే ఆసక్తి మొదలైంది. మరి పూజా హెగ్డే నిజంగా డ్యుయల్ రోల్ లో కనిపించనుందా లేదా అనేది తెలియాలంటే చిత్రబృందం స్పందించాల్సిందే. గోపీక్రిష్ణ మూవీస్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్ర షూటింగ్ అక్టోబర్ రెండవ వారంలో రీస్టార్ట్ అవనుంది.


# అల్లు అర్జున్ అంటే ఇష్టం

బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా, బ్లాక్ రోస్ అనే సినిమా ద్వారా తెలుగు తెరకి పరిచయం అవనుంది. సంపత్ నంది రాసిన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రం నుండి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజైంది. ఎరుపు రంగు చీరలో నలుపు రంగు జాకెట్టు ధరించి, వయ్యారంగా ఫోజిస్తూ చూడగానే గులాబీలాగా కనిపించింది. ఐతే తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్న ఈ భామ, అతి త్వరలోనే మరో తెలుగు సినిమాలో కనిపించనుందని వినిపిస్తుంది. అల్లు అర్జున్ పుష్ప సినిమాలో ప్రత్యేక గీతం కోసం ఊర్వశి రౌతేలా రానుందేమో అన్న అనుమానం వస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినమాలో ప్రత్యేక గీతం కోసం ఊర్వశి రౌతేలా ని అడిగినట్లు గతంలో వార్తలు వచ్చాయి. పాన్ ఇండియా రేంజ్ లో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ ప్రత్యేక గీతంలో ఆడిపాడితే బాగుంటుందని దర్శక నిర్మాతలు ఆలోచిస్తున్నారట. ఈ నేపథ్యంలో ఊర్వశి సంప్రదించారని, ఆమె పారితోషికం భారీగా డిమాండ్ చేసిందని వినబడింది. తాజాగా ఊర్వశి రౌతేలా, బ్లాక్ రోజ్ సినిమాలో తనలోని లేడీ అల్లు అర్జున్ ని చూస్తారంటూ కామెంట్ పెట్టింది. డాన్సుల్లో అల్లు అర్జున్ లాగా కనిపిస్తానని చెప్పింది. అదీగాక డాన్సుల్లో అల్లు అర్జున్ ప్రేరణ అని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో పుష్ప సినిమాలో ఊర్వశి ఉంటుందేమో అన్న అనుమానాలు మొదలయ్యాయి. ఒకవేళ పుష్ప సినిమాలో ఊర్వశి ఓకే అయితే గనక తెర మీద ఇద్దరు అల్లు అర్జున్‌లు కనబడతారు.




# పుష్ప 'ఐటమ్ సాంగ్'లో శ్రద్ధాకపూర్?

ఈ ఏడాదిని 'అల వైకుంఠపురంలో' అనే సూపర్ హిట్ సినిమాతో ప్రారంభించాడు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్. ప్రస్తుతం డైరెక్టర్ సుకుమార్ రూపొందించనున్న పుష్ప సినిమాలో నటిస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన కన్నడ భామ రష్మిక మందన హీరోయిన్గా నటిస్తుంది. ఇక ఇటీవల బన్నీ బర్త్డే సందర్భంగా విడుదల చేసిన పుష్ప టైటిల్ పోస్టర్ ఫస్టుక్ పోస్టర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఊరమాస్ రగ్డ్ లుక్కులో బన్నీ కనిపించి ఫ్యాన్స్ అందరికి ట్రీట్ ఇచ్చాడు. అంతేకాదు ఈ సినిమాను పాన్ ఇండియా లెవల్లో రూపొందిస్తున్నారు సుకుమార్ టీమ్. అందుకు తగ్గట్టుగానే ఐదు భాషల్లో ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక అడవుల్లో జరిగే ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే ఈ మూవీలో బన్నీ లారీడ్రైవరుగా కనిపించనున్నారు. అయితే కథ కథనం గురించి పక్కన పెడితే డైరెక్టర్ సుకుమార్ సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ కి విపరీతమైన క్రేజ్ ఉంది. అందులో భాగంగా ఈ సినిమాలో కూడా ఓ స్పెషల్ సాంగ్ ఉందట. ఈ విషయం పై సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ.. నేను నా శాయశక్తులా ఈ సినిమాకు ది బెస్ట్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నాను. మా కాంబినేషన్లో ప్రతిసారిలాగే ఈ సినిమాలో కూడా ఓ మాంచి ఐటమ్ సాంగ్ ఉంటుందని చెప్పాడు. అంతేగాక మాస్ మ్యూజిక్ తో పాటు మంచి లిరిక్స్ కూడా డిఎస్పీ అందించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. అల్లు అర్జున్ అంటే డాన్స్ మాత్రం పక్కా ఓ రేంజిలో ఉంటుందని ఎక్సపెక్ట్ చేస్తారు. షూటింగ్ ముందే అన్నీ ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేస్తున్నారట. అయితే బన్నీ సరసన ఐటమ్ సాంగ్ లో ఆడిపాడటానికి ఓ ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ని సంప్రదించినట్లు సమాచారం. ఆమె ఎవరో కాదు. సాహెూ బ్యూటీ శ్రద్ధాకపూర్ ని పుష్పలో ఐటమ్ సాంగ్ కోసం కలిసారట. ఏబీసీడీ-2 లో ఆమె డాన్స్ ఇరగదీసిన విషయం తెలిసిందే. పాన్ ఇండియా మూవీ కాబట్టి పాన్ ఇండియాకి పరిచయం ఉన్న స్టార్ అయితే బాగుంటుందని ఆమెతో చర్చలు జరిపినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. రంగస్థలంలో జిగేల్ రాణిగా పూజాహెగ్డే చిందేసింది. మరి ఈసారి ఎవరు చిందేస్తారో చూడాలి. లిస్టులో అయితే చాలామంది ఉన్నారట. అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే.



# అఖిల్ సినిమాకు నిర్మాత దొరికేసినట్లే



డైరక్టర్ సురెందర్ రెడ్డి - హీరో అఖిల కాంబినేషన లో రూపొందే సినిమాకు నిర్మాత దాదాపుగా దొరికేసినట్లే. ఈ ప్రాజెక్టు నుంచి క్రిష్-రాజీవ్ రెడ్డిల బ్యానర్ తప్పుకుంది. ఆ విషయం తెలియక, క్రిష్ బ్యానర్ నే నిర్మాత అని కొన్ని వెబ్ మీడియాలు రాసుకుంటున్నాయి. నిజానికి క్రిష్ ఎప్పుడో ఆ ప్రాజెక్టు నుంచి తప్పకున్నారు. ఇలాంటి నేపథ్యంలో ఓ పెద్ద బ్యానర్ దగ్గరకు ఈ ప్రాజెక్టు వచ్చింది. అయితే ఆ బ్యానర్ ఈ ప్రాజెక్టు ఎంత వరకు వర్కవుట్ అవుతుంది అన్న లెక్కలు వేసుకుంటోంది. ఆ బ్యానర్ ఇప్పటికే ఒక మీడియం, ఒక భారీ ప్రాజెక్టును తలకెత్తుకుంటోంది. ఇలాంటి నేపథ్యంలో ఈ ప్రాజెక్టు కూడా తీసుకుంటే సమాంతరంగా చేయగలమా? లేదా? అని ఆలోచిస్తోంది. అది డిసైడ్ అయితే నిర్మాత దొరికేసినట్లే. లేదూ అంటే మళ్లీ వెదుకులాట ప్రారంభం అవుతుంది. అఖిల్ స్థాయిని మించిన బడ్జెట్ తో సినిమా చేయాలని సురేందర్ రెడ్డి అనుకోవడం వల్లనే ఈ ప్రాజెక్టుకు నిర్మాత దొరకడం లేదు. సరైన హిట్ అనేది ఖాతాలో లేక అఖిల్ స్ట్రగుల్ అవుతున్నాడు. బొమ్మరిల్లు భాస్కర్ డైరక్షన్‌లో ఓ సినిమా నిర్మాణంలో వుంది. ఆ సినిమానే అఖిల్ కెరీర్ ఎలా వుండబోతుంది అన్నది డిసైడ్ చేస్తుంది.

# 'వర్కౌట్స్ నా అందాలను రెట్టింపు చేశాయి'

ఈ సినీ కళా ప్రపంచంలో కొందరు అదృష్టం కొద్ది హీరోయిన్ అవుతారు. మరికొందరేమో ముందే అనుకున్న ప్లాన్ ప్రకారం హీరోయిన్ అవుతారు. ఇంకొందరేమో అనుకోకుండానే హీరోయిన్ అయిపోతారు. అయితే ఇందులో చిన్నప్పటి నుంచి హీరోయిన్ కావాలని కలలు కంటూ పెరిగి మొత్తానికి హీరోయిన్ అయిపోయిన కుర్రభామ నిధి అగర్వాల్. అమ్మడు మోడలింగులో రాణించి సినిమా అవకాశాలను దక్కించుకుంది. బాలీవుడ్ 'మున్నా మైకేల్' సినిమాతో హీరోయినుగా ఎంట్రీ ఇచ్చిన నిధి.. ఆ వెంటనే సౌత్ ఇండస్ట్రీ వైపు అడుగులేసింది. కానీ హీరోయిన్లకి పట్టుదల పరువాలతో పాటు అదృష్టం కూడా కొంత కావాల్సి ఉంటుంది. నిధి విషయంలో అదృష్టం ఆవగింజంత కూడా లేదట. ఎందుకంటే ఈ భామ ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ తనకు ఎలాంటి గుర్తింపు తీసుకురాలేదు. ప్రస్తుతం అమ్మడు పొలిటిషన్ గల్లా జయదేవ్ కొడుకు అశోక్ హీరోగా ఎంట్రీ ఇస్తున్న కొత్త సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉండగా.. అమ్మడు లాక్ డౌన్ లో సమయం వృథా చేయకుండా వర్కౌట్స్ పై దృష్టి పెడుతుందట. ఫిట్ గా ఉండటానికి అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నిధి చెబుతోంది. "లాక్డౌన్ నాకు చాలా ఉపయోగ పడుతుంది. ఈ టైంలో ఫిట్నెస్ సంబంధిత విషయాలు చాలా నేర్చుకున్నాను. అలాగే యోగా చేయడం ప్రారంభించాను. కొన్ని డిటాక్సింగ్ కూడా చేసాను. ఈ యోగా.. వర్కౌట్స్ అన్నీ నా శరీరాకృతిని మెరుగు పరుస్తాయని నేను భావిస్తున్నాను" అని నిధి చెప్పింది. ఇక ఆగష్టు 17తో 27 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ భామ తన పుట్టినరోజును సన్నిహితులతో ఫ్యామిలీతో జరుపుకుందట. "నేనెప్పుడూ అనుకుంటూ ఉంటాను. నా ఫ్యామిలీ మెంబెర్స్ తో అలాగే నా క్లోజ్ ఫ్రెండ్స్ తో వీలైనంత ఎక్కువ సమయం వారితో ఎంజాయ్ చేయాలనీ.. నా పుట్టినరోజున ఫ్యామిలీతో ఎంజాయ్ చేయడం ఆనందంగా ఉంది. ఫ్యామిలీతో ఉండటం అంటే ఓ కల తీరినట్లుగా అనిపిస్తుంది. ఇదేగాక ఫ్యూచర్లో ఒక స్వచ్ఛంధ సంస్థను ఏర్పాటు చేయాలనీ ఉన్నట్లు తన మనసులో కోరికను బయట పెట్టింది నిధి భామ. ఇక త్వరలో వరుస సినిమాలతో అలరిస్తానంటుంది ఈ ఇస్మార్ట్ అమ్మడు. చూడాలి మరి నిధి అందాలు మరింత రెట్టింపు అయ్యాయేమో.. అని ఫ్యాన్స్ అంటున్నారు.



# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




(మొదటి పేజీ తరువాయి)

**రెండు సార్లు బీజేపీ నుంచి బహిష్కరణ**

1938 జనవరి 3న రాజస్తాన్‌లోని బార్మర్ జిల్లా, జాసోల్ గ్రామంలో జశ్వంత్ సింగ్ జన్మించారు. విద్యాభ్యాసం అనంతరం ఆర్మీలో చేరారు. అనంతరం రాజీనామా చేసి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ప్రారంభం నుంచీ బీజేపీలో ఉన్నారు. ఎంపీగా పలు పర్యాయాలు పనిచేశారు. సభలో పదునైన గళంతో స్పష్టంగా తన అభిప్రాయాలను వెల్లడించేవారు. జశ్వంత్ సింగ్ రెండుసార్లు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. 'జిన్నా ఇండియా, పార్టిషన్, ఇండిపెండెన్స్' పుస్తకంలో జిన్నాను ప్రశంసించడంతో తొలిసారి 2009లో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించారు. 2010లో మళ్లీ ఆయన బీజేపీలో చేరారు. ఆ తరువాత, పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ చేయడంతో 2014లో మరోసారి ఆయనను పార్టీ నుంచి తొలగించారు.

**ఏపీ సీఎం వైఎస్ జగన్ సంతాపం**

కేంద్ర మాజీ మంత్రి జశ్వంత్ సింగ్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. సైనికుడి నుంచి పార్లమెంటేరియన్‌గా మారి దేశానికి ఎంతో సేవ చేసి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. జశ్వంత్ సింగ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## పోలీస్ అధికారులపై ఫిర్యాదు



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ఎజెఎస్, ఐఎఫ్ఎస్, సిఎల్‌సి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులు స్వర్ణమేరి వెంకటరమణలతో కలిసి నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గారికి బాధితులకు అన్యాయం చేసిన పోలీసు అధికారులపై ఫిర్యాదు చేయడం జరిగింది. రాత పూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఇరవై నాలుగు రోజులు కాలయాపన చేసి నిర్లక్ష్యంగా దురుసుగా వ్యవహరించిన కడప జిల్లా రాయచోటి అర్బన్ సిఐ రాజు పై చర్యలకు విజ్ఞప్తి పైఅధికారులకు ఫిర్యాదు చేసి పోరాడి 24 రోజులు అనంతరం కేసు నమోదు చేయించుకుంటే విచారణ అధికారిగా నియమించబడిన కడప ఎస్సీ ఎస్టీ సెల్ టు డిఎస్పి సుధాకర్ గారు అరెస్టు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించి నిందితులకు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడానికి అవకాశం కల్పించి నిందితులకు సహకరించి బాధితులకు అన్యాయం చేసిన డీఎస్పీ గారి పై చర్యలుకు విజ్ఞప్తి ఎస్సీ ఎస్టీ సెల్ టు డిఎస్పి సుధాకర్ గారి తీరుపై కడప జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గార్లకు ఫిర్యాదు చేసిన ఫలితంగా విచారణ అధికారి బాధ్యతల నుండి తొలగించి ప్రస్తుతం కడప సిసిఎస్ డిఎస్పి రంగనాయకులు గారిని నియమించినప్పటికీ హైకోర్టులో కౌంటర్ వేసినది లేనిది తెలపకుండా మీరు కూడా హైకోర్టుకు వెళ్లండని ఉచిత సలహాలు ఇచ్చి కేసు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నందున జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకుని ఇప్పటి వరకు మాకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేసి ఆదుకుని నిందితుల నుండి పోలీసులు నుండి రక్షణ కల్పించాలన్నారు.



గుంటూరులో గుఱ్ఱం జాషువా 125వ జయంతి సభలో సోమవారం అరుణాచల కళావేదికలో డా మట్టా ప్రభాత్ కుమార్‌ని సన్మానించారు.

**- వార్తావళి, గుంటూరు**



డాక్టర్ బి రవి కుమార్ ఆధ్వర్యంలో సిహెచ్ శ్రీనివాసరావు మరియు డాక్టర్ హారంది గారు మరియు వారి పారామెడికల్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో రెయిన్ ట్రీ పార్క్ విలాస్ నందు నిర్వహించడం జరిగినది. మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ శ్రీమతి భాగ్యలక్ష్మి గారి ఆధ్వర్యంలో వారి సిబ్బంది హైపోక్లోరైడ్ ద్రావణంతో శానిటైజర్ చేయడం జరిగినది.

**- వార్తావళి, గుంటూరు**

## వెల్లంపల్లి శ్రీనివాస్‌కు కరోనా పాజిటివ్



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** తాజాగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. ఇటీవల తిరుమల బ్రహ్మోత్సవాల్లో సీఎం జగన్‌తో కలిసి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మంత్రి వెల్లంపల్లి వారం రోజుల పాటు తిరుమలలోనే ఉన్నారు. ఈనెల 25వ తేదీన విజయవాడకు చేరుకున్నారు. అప్పటి నుంచి ఆయనకు స్వల్పంగా కోవిడ్ లక్షణాలు కనిపించడంతో పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షల్లో మంత్రికి కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో మంత్రి వెల్లంపల్లి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు

## ముగిసిన సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** తిరుమలలో నిర్వహిస్తున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య ధ్వజావరోహణంతో ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం శ్రీవారికి చక్రస్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉ. 6 నుంచి 9 గంటల మధ్య శ్రీవారి ఆలయంలోని అయినమహల్ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారికి, శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అయినమహల్ ముఖమండపం ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించిన చిన్న పుష్కరిణిలో ఉదయం 8.15 గంటలకు సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణి జలంలో ముంచి స్నానం చేయించారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథం నిర్మాణ పనులు

**తిరుపతి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఇటీవల దగ్ధమైన రథం స్థానంలో నూతన రథం నిర్మాణ పనులు



ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధానార్చకుడు పి.కిరణ్, అర్చక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. రథం తయారీకి వినియోగించే టేకు కలపకు.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా పూజలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. సుమారు రూ. కోటి వ్యయంతో ఈ రథాన్ని నిర్మించనున్నారు.

## టాటా కార్లపై పండుగ ఆఫర్లు



**ముంబై:** ప్రముఖ వాహన సంస్థ టాటా మోటార్స్ తన కార్లపై మరోసారి భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. రానున్న ఫెస్టివ్ సీజన్ కారణంగా కార్లపై తగ్గింపు ధరలను ప్రకటించింది. డిస్కౌంట్ ఆఫర్లు సెప్టెంబర్ 30, 2020 వరకు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా బీఎస్-6 ఇంజీన్‌ఎస్‌యూవీ టాటా హ్యారియర్ కారుపై 80 వేల రూపాయల వరకు రాయితీ ఇస్తోంది. ఇందులో ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలు, కన్స్యూమర్ స్కీమ్, కార్పొరేట్ డిస్కౌంట్లు ఉన్నాయి. బీఎస్6 కార్లకు మాత్రమే అందుబాటులోఉంచిన సంస్థ నెక్సాన్, టైగోర్, టియాగో, హారియర్ పై డిస్కౌంట్లను అందిస్తోంది. అయితే టాటా ఆల్ట్రోజ్ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌లో డిస్కౌంట్‌లను ప్రకటించలేదు.

**టాటా హ్యారియర్ :80 వేల దాకా తగ్గింపు**

25 వేల క్యాష్ డిస్కౌంట్, 15 వేల రూపాయల అదనపు కార్పోరేట్ ఆఫర్, 40 వేల రూపాయల ఎక్స్ ఛేంజ్ ఆఫర్ ఉంది. టాటా హ్యారియర్ మోడల్లోని ఆటోమేటిక్ వేరియంట్లైన డార్క్ ఎడిషన్ ఎక్స్ జెడ్ ప్లస్, ఎక్స్ జెడ్ఏ ప్లస్ మినహా అన్నిమోడళ్లకు తగ్గింపు ధరలను అందిస్తోంది. హారియర్ 2-లీటర్ డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది. 170 పిఎస్ పవర్, 350 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. -స్పీడ్ ఆటోమేటిక్ , మాన్యువల్ ట్రాన్మిషన్లలో లభ్యం. ఎస్‌యూవీ ధర 13.84 లక్షలు

**బీఎస్-6 టాటా టియాగో**

32,000 రూపాయల వరకు తగ్గింపును అందిస్తోంది. కన్స్యూమర్ స్కీమ్ 15వేలు, 7 వేల వరకు కార్పొరేట్ తగ్గింపు, 10 ఎక్స్ఛేంజ్ ఆఫర్ కలిపి మొత్తం ప్రయోజనం 32 వేలు. అయితే కార్పొరేట్ ఆఫర్ టాటా గ్రూప్, టీఎంఎల్ ఉద్యోగులు, టాటా ట్రస్ట్ ఇండియా, టాటా గ్రూప్ ఎస్ఎస్ఎస్ రెఫరల్, టాప్ 10, టాప్ 20 కార్పొరేట్స్ తోపాటు, కోవిడ్-19 యోధులకు, ఆరోగ్య కార్యకర్తలకు మాత్రమే వర్తిస్తుంది.

**బీఎస్- 6 టాటా నెక్సాన్**

టాటా మోటార్స్ సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ టాటా నెక్సాన్ మోడల్ పై 15 వేల రూపాయల ఎక్స్ ఛేంజ్ ఆఫర్ ఇచ్చింది. అయితే డీజిల్ వేరియంట్లో మాత్రమే, డీజిల్ డెరివేటివ్‌ను ఎంచుకునే వినియోగదారులకు 10 వేల కార్పొరేట్ డిస్కౌంట్ పొందవచ్చు. నెక్సాన్ పెట్రోల్ వేరియంట్ ఆఫర్లు ఉన్నప్పటికీ చాలా స్వల్పం.

## ఎంపీ అవినాష్ రెడ్డి క్షేమం కోరుతూ పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోగ్య క్షేమాలను కోరుతూ.. వైసీపీ రాష్ట్ర సీనియర్ నేత మాసీమ బాబు ఆధ్వర్యంలో కడప అమీన్ పీర్ (పెద్దదర్గా)లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనునిత్యం జిల్లా ప్రజల సేవలో పరితపిస్తూ.. సమస్యలపై వెంటనే స్పందించే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కరోనా బారి నుండి వెంటనే కోలుకోవాలని.. ఈ సందర్బంగా మాసీమ బాబు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీ అవినాష్ రెడ్డికి ఆ భగవంతుడు "అల్లాహ్" ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని ప్రార్థించారు. కోవిడ్ నుండి త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రజల ముందుకు రావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం మొత్తం సుభిక్షంగా ఉండాలని వారు "అల్లాహ్" ను ప్రార్థించారు. ఎంపీ అవినాష్ రెడ్డితో పాటు.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. నగర ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వైసీపీ నేతలు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు, జిల్లా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ముందుగా.. దర్గాలో పూల చదర్ సమర్పించి ఫాతెహా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి, 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మున్నా, ఎంపీ అవినాష్ రెడ్డి అభిమానుల, స్థానిక వైసీపీ మైనారిటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపాయికే బైక్ బుక్



**ముంబై:** కరోనా కాలంలో రవాణా సదుపాయాలు తగినంతగా లేక ఇబ్బందులు పడుతూ, ద్విచక్ర వాహనాన్ని సొంతం చేసుకోవాలని చూస్తున్న వారికోసం ఫెడరల్ బ్యాంక్ శుభవార్త చెప్పింది. కేవలం ఒక్క రూపాయికే బైక్ బుక్ చేసుకోవచ్చంటూ తన కస్టమర్లకు ఊరటనిచ్చింది. బ్యాంక్ కస్టమర్లుఫెడరల్ డెబిట్ కార్డు ద్వారా కేవలం ఒక్క రూపాయి చెల్లించి, మిగిలిన సొమ్మును ఈఎంఐ చెల్లింపు అవకాశంతో కొనుగోలు చేయవచ్చని ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలో ఎంపిక చేసిన హీరో, హోండా, టీవీఎస్ షోరూంలలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపింది. మరోవైపు ఫెస్టివల్ ఆఫర్‌గా ఎంపిక చేసిన హోండా మోటార్ సైకిల్ షోరూంల ద్వారా డెబిట్ కార్డు ఈఎంఐతో బైక్ కొనుగోలు చేసినవారికి 5 శాతం క్యాష్‌బ్యాక్‌ను సైతం బ్యాంక్ అందిస్తోంది. 3, 6, 9,12 నెలలకు ఈఎంఐను ఎంచుకునే అవకాశాన్ని ఖాతాదారులకు ఫెడరల్ బ్యాంక్ కల్పిస్తోంది. ఈఎంఐ అర్హతను తెలుసుకోవడానికి ఫెడరల్ బ్యాంక్ కస్టమర్లు అని టైప్ చేసి 5676762 నంబర్‌కు ఎస్ఎంఎస్ చేయాలి. అలాగే 7812900900 నంబరుకు మిస్డ్‌కాల్ ఇచ్చి కూడా వివరాలు తెలుసుకోవచ్చు. హోండా మోటార్ సైకిల్ షోరూమ్‌ల నుండి ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేవారికి పండుగ ఆఫర్‌గా5 శాతం క్యాష్ బ్యాక ఆఫర్ కూడా ఉంది. 500సీసీ ఇంజన్ కన్నా తక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌లపై 17 శాతం వడ్డీ రేటు అందిస్తున్నట్లు బ్యాంకు పేర్కొంది. రానున్న పండుగ సీజన్, కరోనా మహమ్మారి ప్రోటోకాల్స్, కార్డ్‌ల ద్వారా ద్విచక్ర వాహనాల కొనుగోళ్లపై జీఎస్‌టీ తగ్గింపు నేపథ్యంలో ఈజీ ఫైనాన్స్, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో కస్టమర్లకు ప్రోత్సాహాన్నివ్వాలని భావిస్తున్నట్టు బ్యాంకు తెలిపింది. భారతదేశం అంతటా 36,000 దుకాణాలలో వినియోగదారుల డ్యూరబుల్స్ కొనుగోలు కోసం బ్యాంక్ డెబిట్ కార్డులపై ఈఎంఐ సదుపాయం అందిస్తోంది. కాగా ఈకామర్స్ పోర్టల్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కొనుగోళ్లపై కూడా ఇటీవలఈఎంఐ ఆఫర్ అందించడం ప్రారంభించింది.

## చట్టాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు



**హైదరాబాద్, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ఇక నుంచి తెలుగులో చట్టాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజలకు అర్థమయ్యే భాషలో చట్టాలుండేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఆంగ్లంలో ఉన్న చట్టాలను తెలుగులో ఉండేలా రూపొందించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పాలనా నిబంధనలు, ఇతర అంశాలు, చట్టాలు, మాన్యువల్స్ నిబంధనావళి, సర్వీస్‌రూల్స్ వంటివి ఉద్యోగులకు ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని సిఎం కెసిఆర్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. చట్టాలను ఇకపై తెలుగులో కూడా అనువదించాలని కొత్త చట్టాలు పూర్తిగా తెలుగులో సంపూర్ణ ఉప శీర్షికలతో ముద్రించాలని కూడా సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఇక నుంచి ప్రతి ఆర్డర్, సర్క్యులర్ తెలుగు, ఇంగ్లీష్‌లో విడుదల చేయాలని సిఎం ఆదేశించిడంతో ఆ దిశగా అధికారులు కృషి చేస్తున్నారు.

## ఎయిరిండియా కొనుగోలు రేసులో అమెరికా ఆ దిగ్గజ సంస్థ!



ఎయిరిండియా విక్రయానికి కేంద్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఎయిరిండియాను కొనుగోలు చేసేందుకు ఏ సంస్థ ముందుకు రాకపోవడంతో ఈ ప్రక్రియ జాప్యం అవుతోంది. కోవిడ్ సంక్షోభం నేపథ్యంలో సింగపూర్ ఎయిర్లైన్స్ వంటి సంస్థలు ఎయిరిండియా కొనుగోలుకు తమకు ఆసక్తి లేదంటూ వెనక్కి తగ్గాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా కొనుగోలుకు ఫండ్ ఇంటరప్స్ ఇన్ కార్పొరేటెడ్ ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమెరికాకు చెందిన ఫండ్ ఇంటరప్స్ ఇన్ కార్పొరేటెడ్ ఆసక్తి చూపుతోంది. ఎయిరిండియా విలువను ఇప్పటికే అది లెక్కకట్టిందని.. ఇన్వ్ ఇట్ మార్గంలో సంయుక్తంగా బిడ్ ను దాఖలు చేసేందుకు భారత బ్యాంకులు పెట్టుబడుదార్లతో చర్చలు కూడా మొదలుపెట్టిందని ఒక తెలుస్తుంది . కాగా ఈ బిడ్ కు ముందు వరుసలో ఉన్న టాటాలు.. మిస్త్రీ వాటాను కొనుగోలు చేసే క్రమంలో ఉండడంతో తాజా పరిణామం కేంద్ర ప్రభుత్వానికి ఊరటనిచ్చేదేనని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆసక్తి వ్యక్తీకరణకు చివరితేదీ అక్టోబర్ 30 అన్న సంగతి తెలిసిందే.

## ఏపీలో ఇంటికే వైద్యం

ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పౌరుల ఆరోగ్య వివరాలను సేకరించి ఇంటి వద్దే ఉచితంగా వైద్యం అందించే సదుపాయం దేశంలో తొలిసారిగా ఏపీలో మొదలు కానుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వేల మంది ఏఎన్ఎంలు సోమవారం నుంచి 1.48 కోట్ల కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి సుమారు 5.34 కోట్ల మంది ప్రజల వివరాలను నమోదు చేయనున్నారు. ప్రమాదకరంగా పరిగణించే ఏడు రకాల జబ్బులను గుర్తించడంతోపాటు వైద్య సదుపాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా డేటాను నమోదు చేస్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆరోగ్య రంగాన్ని సంస్కరించి ప్రజల ఆరోగ్య వివరాలన్నీ క్యూఆర్ కోడ్‌తో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రోజుకు 25 నుంచి 30 ఇళ్లలో స్క్రీనింగ్ చేపట్టి నెల రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ఏఎన్ఎంలకు 40వేల మంది ఆశా కార్యకర్తలు సాయం అందిస్తారు. స్క్రీనింగ్ ద్వారా సేకరించే ఆరోగ్య వివరాలు ఎన్‌సీడీ అండ్ ఏఎంబీ యాప్‌లో నమోదవుతాయి. అక్కడ నుంచి సెంట్రల్ పోర్టల్‌కు అనుసంధానం అవుతాయి.

## అంతర్రాష్ట్ర దోపిడి దొంగల ముఠా అరెస్టు

**కారు, పిస్టల్, మూడు బైకులు స్వాధీనం**

**కడప, వార్తావళి, సెప్టెంబర్ 28 :** కడప జిల్లా రాజంపేట పట్టణంలోని రాయచోటి రోడ్డు బ్రాహ్మణపల్లె సబ్‌స్టేషన్ వద్ద ఆదివారం తెల్లవారుజామున అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ వి.నారాయణ స్వామిరెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా కొందరు యువకులు పారిపోవడాన్ని గమనించి వారిని పట్టుకుని విచారించడంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారి, అనంతపురం జిల్లాల్లో వారు దోపిడీలకు పాల్పడిన వారిగా గుర్తించారు.జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదివారం తన కార్యాలయంలో విలేకరులకు కేసు వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన పలువురు అనంతపురం పరిసర ప్రాంతాలతో పాటు రాయదుర్గం, కడప నగరం, రాజంపేట పరిసరాల్లో నివాసముంటూ ముందుగా రెక్కీ చేసి దోపిడీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. మూడురోజుల క్రితం రాజంపేటలోని బ్రాహ్మణపల్లె వద్ద యాసిర్, వంశీ, కిరణ్, రాజేష్ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో వారిని అదుపులోకి తీసుకుని వారిచ్చిన సమాచారంతో మొత్తం 21 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. నిందితుల నుంచి కారు, నాటు తుపాకీ, రూ.10,300 నగదు, మూడు బైక్‌లు, 15 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## 125 మంది పోలీసులతో కార్డన్ ఆపరేషన్

**ప్రకాశం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** ప్రకాశం జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశిల్ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి.ప్రసాదు పర్యేక్షణలో సింగరాయకొండలో 125 మంది పోలీసులతో కార్డన్ ఆపరేషన్ నిర్వహించారు. పట్టణంలోని బాలాజినాగర్,పోతలచెంచయ్యకాలని,బాలిరెడ్డినగర్లో కార్డన్ చర్చ్ నిర్వహించారు. పోలీసులు కాలనీలను ఒక్కసారిగా చుట్టుముట్టడంతో కాలనీవాసులు ఆందోళనకు గురైనారు. దింతో స్థానిక ఎస్.ఐ. సంపత్ కుమార్ ఈఆపరేషన్ ఉద్దేశం వివరించటంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖిలల్లో 36 అనుమానిత మోటార్ సైకిళ్ళు, నాలుగుచక్రాల ఆటోతో పాటు ఏడు మారణాయుదాలను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటిని సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.వీటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించి తీసుక వెళ్ళవచ్చని సి.ఐ. శ్రీనివాసరావు తెలిపారు. సంఘవిద్రోహ శక్తులను కట్టడి చేసే కార్యక్రమంలో భాగంగానే ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు డి.ఎస్.పి.ప్రసాదు తెలిపారు. ఈ తనిఖిలల్లో టంగుటూరు, జరుగుమల్లి ఎస్.ఐ. లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.




(మొదటిపేజి తరువాయి)

బోర్ ఎక్కడ వేస్తే నీళ్లు పడతాయన్న సర్వే కూడా చేస్తాం. బోర్ వేసేందుకు, సర్వే ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. ఇప్పటికే రైతులు వేసుకున్న బోర్లు ఫెయిలైతే.. మళ్లీ వేయిస్తాం. యూనిట్‌కు 6.80 పైసలు చొప్పున నెలకు రూ.9,272 విద్యుత్ బిల్లును భరిస్తాం. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.8,655 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వంలో పగటిపూట విద్యుత్ ఇవ్వాలనే ఆలోచన రాలేదు. గత ప్రభుత్వం హయాంలో ఫీడర్ల కెపాసిటీ 59 శాతం మాత్రమే ఉండేది. రూ.1700 కోట్లు ఖర్చు చేసి ఫీడర్ల కెపాసిటీని 89శాతానికి తీసుకొచ్చాం.

**లోపాలుంటే రైతుకు ప్రశ్నించే హక్కు**

మీటర్లు బిగించడం ద్వారా రైతులకు ఏ ఇబ్బంది ఉండదు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా లోడ్ తెలుసుకునేందుకే మీటర్లు. మీటర్ల ఏర్పాటుతో కరెంట్ ఎంత ఓల్టేజ్‌తో సరఫరా అవుతుందో తెలుసుకోవచ్చులో ఓల్టేజ్ ఉన్న చోట ఫీడర్ కెపాసిటీ పెంచి నాణ్యమైన విద్యుత్ ఇచ్చే అవకాశం ఉంటుంది. విద్యుత్ బిల్లులకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్‌లో వేస్తాం.రైతులే నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లిస్తారు. విద్యుత్ సరఫరాలో లోపాలుంటే రైతుకు ప్రశ్నించే హక్కు ఉంటుంది. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం. 10వేల మెగావాట్ల సోలార్ పవర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాం. సోలార్ ఉత్పత్తి ద్వారా యూనిట్ రూ.2.30కే అందుబాటులోకి వస్తుంది. రైతులపై విద్యుత్ భారం మోపుతున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్న వారిని రైతులే నిలదీస్తారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో జనతాబజార్ తీసుకొస్తాం.'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నబాబు, అనిల్ కుమార్ యాదవ్, గుమ్మనూరు జయరామ్, సీదిరి అప్పలరాజు, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరైయ్యారు.

**ఉచిత బోర్లకు మార్గదర్శకాలు..**

గ్రామ వలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల్లో రైతులు సమర్పించిన దరఖాస్తులను తొలుత వీఆర్వో పరిశీలిస్తారు. అక్కడి నుంచి డ్వామా ఏపీడీకి వెళ్తాయి. ఆ దరఖాస్తులను ఆయన భూగర్భ జలాల సర్వే కోసం జియాలజిస్టుకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి రాగానే డ్వామా ఏపీడీ ఆ దరఖాస్తుకు పరిపాలనా అనుమతి ఇస్తారు. అనుమతి అనంతరం కాంట్రాక్టర్ బోరుబావులను తవ్వుతారు. ఒకసారి బోర్‌వెల్ విఫలమైతే మరోసారి కూడా బోర్ వేస్తారు. ఈ పథకం కింద వేసే అన్ని బోర్లకు సామాజిక ఆడిట్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం సమర్థవంతంగా పర్యవేక్షణకు, అమలుకు రాష్ట్ర స్థాయిలో పీఎంయూ (ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్) ఏర్పాటు చేస్తారు. బోర్ వేయడం పూర్తయిన తరువాత కాంట్రాక్టర్‌తో పాటు లబ్ధిదారుడి సమక్షంలో జియో ట్యాగింగ్‌తో కూడిన డిజిటల్ ఫొటో తీస్తారు.

## నాటు సారా తాగి జీవితాలు పాడు చేసుకోకూడదు ఎస్ ఐ నారాయణరావు



**గొలుగొండ, వార్తావళి, సెప్టెంబర్ 28 :** నాటు సారా తాగి జీవితాలు పాడు చేసుకోకూడదని గొలుగొండ ఎస్ ఐ నారాయణరావు ప్రజలకు సూచించారు. ప్రతిరోజు గ్రామాల్లో ఆయన సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పలు సూచనలు తెలియజేస్తున్నారు. అమ్మపేట గ్రామంలో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ మధ్యకాలంలో నాటుసారా గ్రామాల్లో తాగడం వల్ల చాలామంది కి ఆరోగ్యం పాడవుతుందని, మీరు తాగడం వల్ల మీ కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని అది గ్రహించిన మద్యానికి దూరంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలకి పోలీసు వారి నుంచి ఏ అవసరం వచ్చినా గొలుగొండ పోలీసు వారికి సంప్రదించాలని సూచించారు.

## కంటి క్యాన్సర్ బాధితురాలికి వైసీపీ నేత కొణతాల భాస్కర్ సాయం

**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవట మే నిజమైన మానవత్వమని వైసీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన భావన అనే చిన్నారి గత కొన్నేల్లుగా నేత్ర సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఇటీవల వాట్సప్‌లో వైరల్ అవుతున్న ఈ విషయాన్ని గుర్తించిన పట్ట ణంలోని జీవీఎంసీ 80వవార్డుకు చెందిన వైసీపీ ఇన్‌ఛార్జ్ కొణతాల భాస్కరరావు చలించిపోయారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయ న చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భావన తల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితి సరిగా లేని కారణంగా ప్రతీ నెలా పాపకు కీమో థెరపీ చేయించటం కూడా కష్టమవుతోందని తమ అసహాయతను వ్యక్తం చేసారు. చిన్నారి పరి స్థితిని చూసి చలించిన భాస్కర్ చిన్నారికి ఒక నెలకు అయ్యే ట్రీట్‌మెంట్ ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం స్థానిక లక్ష్మీనారాయణ నగర్‌లోని వైసీపీ క్యాం ప్ కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ చేతుల మీదుగా చిన్నారి భావన తల్లిదండ్రులకు నగదును అంద జేసారు. తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ చిన్నవయసులో భావనకు ఇలాంటి కష్టం రావటం బాధాకరమన్నారు. పరిస్థితిని తెలుసుకుని సాయం చేసేందుకు ముందుకు వచ్చిన భాస్కర్ సేవా నిరతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కేఎం నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్, కర్రి నాయుడు, విల్లూరి రాముడు, కొణతాల చందు, కోసూరి వెంకటేశ్వరరావు, దాడి మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈసారీ ఆమె అంతరిక్షం నుంచే ఓటేస్తారు



అమెరికాలోని కోట్లాది మంది ఓటర్లకు ఆమె కాస్త భిన్నం. అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే వీలుంది. అదే సమయంలో ఆమెకు ఉంది. కాకుంటే.. మిగిలిన వారందరికి భిన్నంగా ఆమె అంతరిక్షం నుంచి ఓటు వేయనున్నారు. తనకున్న ఓటుహక్కును ఎట్టి పరిస్థితుల్లో మిస్ కావటానికి ససేమిరా అనే ఆమె ఎవరో కాదు.. వ్యోమోగామి కేట్ రూబిన్స్. కేట్ పూర్తి పేరు కేథ్లీన్ హ్యాలసీ కేట్ రూబిన్స్. నాసాలో వ్యోమగామిగా పని చేసే ఆమె.. పుట్టింది కాలిఫోర్నియాలో. ఉంటున్నది టెక్సాస్ లో. పదో తరగతి చదివే సమయంలోనే అంతరిక్షంలో వెళ్లేందుకు అవసరమైన డబ్బుల కోసం ఇంటి చుట్టుపక్కల పని చేసేందుకు వెనుకాడేది కాదు. ప్రస్తుం 41 ఏళ్ల కేట్ తన 30 ఏటలో నాసాలో చేరారు. ప్రపంచంలో అంతరిక్షంలోకి అడుగు పెట్టిన 60వ మహిళగా ఆమె ఉన్నారు. ఆమె తర్వాత మరో ఐదుగురు మహిళలు అంతరిక్షంలో చేరుకొని పని చేస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. కేట్ గత అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలోనూ అంతరిక్షంలోనే ఉన్నారు. వాస్తవానికి ఆమె భూమికి తిరిగి వచ్చిన నాలుగు రోజులకు అధ్యక్ష ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. అయినప్పటికీ ముందుస్తుగా ఆమె తన ఓటును వేసేశారు. మళ్లీ భూమి మీదకు వచ్చిన ఆమె.. అక్టోబరు మధ్యలో అంతరిక్షానికి వెళ్లనున్నారు. దీంతో.. ఈసారీ ఆమె అంతరిక్షం నుంచే అధ్యక్షపదవికి పోటీ పడుతున్న అభ్యర్థుల్లో ఎవరో ఒకరికి ఓటు వేయనున్నారు. తాను ఎవరికి ఓటు వేసిన విషయాన్ని ఆమె వెల్లడించలేదు. కాకుంటే.. తన ఓటుహక్కును మాత్రం తప్పనిసరిగా వినియోగించుకుంటానని మాత్రం ఆమె స్పష్టం చేస్తున్నారు. వచ్చే ఏడాది తిరిగి వచ్చే ఆమె.. అంతరిక్షం నుంచి ఎలక్ట్రానిక్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయనున్నారు. ఆమె వేసే ఒక్క ఓటుతోనే అధ్యక్ష ఎన్నికల ఫలితంలో తేడా రాకపోవచ్చు. కానీ.. తన ఓటుహక్కును వినియోగించటానికి ఇచ్చే ప్రాధాన్యత ఎంతన్నది ఆమెను చూస్తేనే తెలుస్తుంది. మనల్ని పాలించే వారిని ఎన్నుకోవటానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆమెను చూసైనా.. ఓటును లైట్ తీసుకునే మనోళ్ల మైండ్ సెట్ మారితే బాగుండన్న అభిప్రాయం కలుగక మానదు.

## భగత్ సింగ్ యువతకు స్ఫూర్తి



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. భగత్ సింగ్ 113 జయంతి వేడుకలను సోమవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పోరాటం ఎనలేనిది అన్నారు. బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించిన వారిలో ప్రధానంగా నిలిచారనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దంగేటి సూర్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ వర్మ, జిల్లా కార్యదర్శి పరమేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కర్రి రామకృష్ణ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు డాక్టర్ గల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల గురించి లెక్చర్లు ఇస్తున్న సజ్జల

**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 28:** చట్టాల గురించి లెక్చర్లు ఇస్తున్న సజ్జల రామకృష్ణరెడ్డి ముందు అక్రమ సొత్తుతో కట్టిన ఇళ్లను ఖాళీ చెయ్యమని జగన్ రెడ్డి గారిని డిమాండ్ చెయ్యాలి. ఏపీ ప్రభుత్వ సలహాదారులు, శ్రీ సజ్జల రామకృష్ణా రెడ్డి ట్వీట్‌కి మాజీ మంత్రివర్యులు, శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు కౌంటర్ ట్వీట్.లి జగన్ రెడ్డి ఇప్పటికైనా అక్రమాస్తులు ప్రభుత్వ ఖజానాకి జమ చేసి చట్టాన్ని గౌరవించండి. ఏడాదిలో రాజకీయ నాయకుల పై పెండింగ్ లో ఉన్న కేసుల విచారణ పూర్తి చెయ్యాలని సుప్రీంకోర్టు నిర్ణ యించింది. 43 వేల కోట్ల ప్రజా ధనం దోపిడీ, యాలహంక రాజప్రసాదం, లోటస్ పాండ్ ప్యాలస్, తాడేపల్లిలో విలాస వంతమైన విల్లా, పేదల భూములు కొట్టిసి కట్టిన ఇడుపుల పాయ ఎస్టేట్, దొంగ సొమ్ముతో పెట్టిన సాక్షి, క్విడ్ ప్రో కో తో పెట్టిన భారతి సిమెంట్స్ ఇలా అనేక ఆస్తులు ఈడీ అటాచ్ చేసింది. రకరకాల పిటిషన్లు వేసి 10 ఏళ్ళు గడిపేసారు. ఇప్పటికైనా దోచుకున్న సొత్తు ప్రజలకు ఇచ్చేయండి లేకపోతే మరోసారి జైలుబాట తప్పదు. చట్టాల గురించి లెక్చర్లు ఇస్తున్న సజ్జల రామకృష్ణరెడ్డి ముందు అక్రమ సొత్తుతో కట్టిన ఇళ్లను ఖాళీ చెయ్యమని జగన్ రెడ్డి గారిని డిమాండ్ చెయ్యాలి.

## జగదీష్ శ్రమకు తగిన గుర్తింపు

**తెలుగుదేశం శ్రేణులు అభినందనల వెల్లువ**



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 28 :** తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశం ఎక్స్ ఎం పి పి కొణతాల సావిత్రి శ్రీనివాసరావు స్వగృహం నందు ఈరోజు ఉదయం 11 గంటలకు మండల పార్టీ అధ్యక్షులు పచ్చ కూర రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో నడిపల్లి గణేష్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు శ్రీ బుద్ధ నాగ జగదీశ్వర్ గారికి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా మొట్టమొదటిసారిగా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి అనకాపల్లి మండల కమిటీ తరఫున కృతజ్ఞత అభినందనలను తెలియజేసుకుంటున్నాము పార్టీ ఆవిర్భావం నుండి చిత్తశుద్ధితో నిరంతరం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తో పాటు, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ వద్దన్నా జగదీశ్వర్ రావు తగిన గుర్తింపు లభించిందని ఆ పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.నాగ జగదీష్ తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నారని అటువంటి వ్యక్తికి అధ్యక్షులుగా నియమించడం వల్ల పార్టీ బలోపేతం అవుతుందని వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు మాజీ ఎంపీపీ సావిత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ అనకాపల్లి మండలం లో పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తామని ప్రజా సమస్యలపై నిరంతరం జగదీష్ గారి ఆదేశాలతో కలిసి పని చేస్తామని అన్ని గ్రామాల్లో త్వరలో కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని శ్రీనివాసరావు తెలిపారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంతులూరి రాజబాబు మాట్లాడుతూ నాగ జగదీష్ అన్ని వర్గాలను కలుపుకొని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం పై పోరాటానికి కార్యకర్తలను సిద్ధం చేయాలని తెలిపారు మాజీ జెడ్పిటిసి పల్లెల గంగాభవాని నాగేశ్వరరావు రొంగలి సూరిబాబు కోట్ని బాలాజీ అక్కిరెడ్డి రమణబాబు ఎక్స్ ఎం పి టి సి రాపేట రాము బొడ్డపాటి వెంకట సూరి దొడ్డి సత్య అప్పారావ్ వెలు సూరి శ్రీనివాసరావు చదరం కాశీ విశ్వనాథ కర్రీ బాబి రాపేట్ రామ్ కుమార్ రాజు వియ్యపు సింహాచలం యాదవ్ రాజు మొదలగువారు అభినందనలు తెలిపారు.

## డీజిల్ పెట్రోల్‌పై వ్యాట్ టాక్స్ తగ్గించాలని సిపిఐ డిమాండ్



**చోడవరం, వార్తావళి, సెప్టెంబర్ 28 :** భారతదేశంలో ఎన్ డి ఏ గవర్నమెంట్ డీజిల్ పెట్రోల్ పై వ్యాట్ ట్యాక్స్ 32 రూపాయలు 92 పైసలు పెంచి లీటరు 88 రూపాయల కు ప్రజలకు అమ్ముతుంది ది మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 9.48 పైసలు ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని ఇప్పుడు 32.92 పైసలకు పెంచింది అప్పుడు బ్యారెల్ ధర 140 డాలర్లు ఉండేది ఇప్పుడు అదే బ్యారెల్ ధర 40 డాలర్లు ఉండగా ఇప్పుడు ఎనభై ఎనిమిది రూపాయలకు పెట్రోల్ కంట డీజిల్ ధర ఎక్కువగా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ప్రభుత్వానికి పేద మధ్యతరగతి ప్రజలపై ఎంత ఉందో ఇప్పుడు తెలుస్తుంది ఇప్పటికైనా నా డీజిల్ పెట్రోల్ ధరలు పై ఉన్న వ్యాట్ ట్యాక్స్ ను తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సంఘ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తూ ఈరోజు మినీ గూడ్స్ వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి శంకర్రావు కర్రీ శీను శంకర్రావు పైడి బాబు సాయి తాతారావు అప్పారావు తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.

## ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద



ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. భారీ వర్షాల దెబ్బకి వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. చెరువులు కుంటలు నిండు కుండను తలపిస్తున్నాయి. అనేక చోట్ల రోడ్లపై నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక గ్రామాలకు సంబంధాలు సైతం తెగిపోయాయి. వానలకు కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. గంట గంటకి వరద తీవ్రత పెరిగిపోతుంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 16.2 అడుగులకు నీటిమట్టం చేరింది. ఇన్ ఫ్లో 6.66 లక్షలు క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 6.61 లక్షల క్యూసెక్కులుగా ఉంది. భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో కృష్ణా నది వరద ప్రవాహంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకి గురైయ్యాయి. కృష్ణలంక తారకరామనగర్ భూపేష్ గుప్తానగర్లో ఇళ్లు నీట మునిగాయి. దీనితో విజయవాడ నగరంలో నాలుగు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ముంపు గ్రామాల వాసులని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. లంక గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి పరిస్థితిని జిల్లా కలెక్టర్ సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబుకు జగన్ సర్కార్ షాకిచ్చింది. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి అధికారులు నోటీసులు జారీ చేశారు. కృష్ణా నది వరద 5 లక్షల క్యూసెక్కులకు పెరగడంతో ఈ నోటీసులు జారీచేసినట్టు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. చంద్రబాబు ఇంటితో పాటూ కరకట్టపై ఉన్న ఇతర నివాసాలకు కూడా నోటీసులు ఇచ్చారు. వరద పెరుగుతుండటంతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. వరద ఇంకా పెరిగే అవకాశం ఉందని ఇళ్లల్లో ఎవరు ఉండొద్దు అని సురక్షిత ప్రాంతాలకి వెళ్లాలని చెప్తున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి పరిధిలో చంద్రబాబు అద్దె ఇంట్లో ఉండటం తెలిసిందే. కరోనా నేపథ్యంలో హైదరాబాద్ వెళ్లిపోయిన ఆయన..ఏదైనా పని నిమిత్తం వచ్చి ఆ తరువాత మళ్లీ హైదరాబాద్ కి వెళ్లిపోతున్నారు. ఈ అద్దె నివాసంలో పెద్దగా ఉండటం లేదు. గతేడాది కూడా భారీ వర్షాలు కురవడంతో ప్రకాశం బ్యారేజీకి వరద భారీగా పెరిగింది. అప్పుడు కూడా చంద్రబాబుకు అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇంటిని ఖాళీ చేయాలని కోరారు. ఈ వ్యవహారంపై అప్పట్లో రాజకీయంగా దుమారం రేగింది. ఉద్దేశపూర్వకంగానే ప్రకాశం బ్యారేజీ గేట్లు మూసేసి వరద పెరిగేలా చేసి చంద్రబాబు నివాసం ఉండే ఇల్లు మునిగేలా చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. తాజాగా మరోసారి చంద్రబాబు నివాసానికి నోటీసులు జారీచేయడంతో దీనిపై మరో వివాదం రాజుకునే అవకాశం లేకపోలేదు.

## అమెరికాకు ట్రంప్ చెల్లించిన పన్ను 750 డాలర్లేనట?





అమెరికా ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అక్కడి ప్రముఖ పత్రిక న్యూయార్క్ టైమ్స్ బాంబు పేల్చింది. అమెరికా కంటే భారత్ కే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎక్కువ ఆదాయపు పన్ను చెల్లించాడని సంచలన కథనాన్ని ప్రచురించింది. ఇదిప్పుడు అమెరికాలో వైరల్ గా మారింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన 2016 సంవత్సరంలో.. ఆ తర్వాత అధ్యక్షుడిగా ఎన్నికైన మొదటి ఏడాదిలో కేవలం 750 డాలర్లు (సుమారు 55000) మాత్రమే అమెరికాకు ఆదాయపు పన్నును చెల్లించారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఆధారాలతో సహా తెలిపింది. గత రెండు దశాబ్దాలుగా ట్రంప్ – ఆయన కంపెనీలు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలను సేకరించి న్యూయార్క్ టైమ్స్ ప్రచురించింది. గత 15 ఏళ్లలో పదేళ్లు ట్రంప్ పన్ను చెల్లించలేదని.. తన కంపెనీల్లో వచ్చిన నష్టాలను చూపిస్తూ పన్నులు ఎగ్గొట్టారని ఆ పత్రిక ఆరోపించింది. ఇదే సమయంలో విదేశాల్లో ట్రంప్ పన్నులు చెల్లిస్తున్నట్టు పత్రిక పేర్కొంది. 2017లో ట్రంప్ ఆయన కంపెనీలు కలిపి భారత ప్రభుత్వానికి 145400 డాలర్లు పన్ను రూపంలో చెల్లించినట్లు పేర్కొంది. కాగా ఈ వార్తలపై స్పందించిన ట్రంప్ ఇవన్నీ తప్పుడు వార్తలు అంటూ కొట్టిపారేశారు. తాను పన్నులన్నీ చెల్లిస్తూ వస్తున్నానని తెలిపారు. గాలి వార్తలు నమ్మవద్దంటూ ప్రజలను కోరారు. అయితే అమెరికాకు రిచర్డ్ నిక్సన్ అధ్యక్షుడయ్యాక అందరూ ప్రతి ఏడాది ఆదాయపు పన్ను వివరాలు తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక మాత్రం ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారు. దీంతో పత్రిక సంచలన కథనాన్ని బయటపెట్టింది. రెండోసారి అధ్యక్షుడు అవుదామనుకుంటున్న ట్రంప్ కు ఇదిప్పుడు ఇబ్బందిగా మారింది.

## వారపు సంత లేక నిర్మానుష్యంగా కేడిపేట

**కేడిపేట, వార్తావళి, సెప్టెంబర్ 28 :** గొలుగొండ మండలం కేడిపేట వారపు సంత బంద్‌తో ప్రధాన రహదారి, సంత ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఈ గ్రామంలో కరోనా కేసులు భారీగా నమోదు కావడంతో అధికారులు సోమవారం వారపు సంత రద్దు చేశారు. దీంతో ప్రతి సోమవారం ఈ సంతతో కళకళలాడే కేడిపేట గ్రామం బోసిపోయింది. సుమారు వంద గ్రామాలనుండి గిరిజన, మైదాన ప్రాంతాల ప్రజలు వస్తూ ఉంటారు. ఈ పరిస్థితి కరోనా కేసులు తగ్గుముఖం పట్టే వరకు తప్పదని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. దీనికి ప్రజలు, వ్యాపారులు సహకరిస్తున్నారు. ముందు రోజు ఆదివారం పంచాయతీ అధికారులు మైక్ ప్రచారం నిర్వహించడంతో సంత జరగలేదు.






# విశాఖపట్నం వార్తలు

(మొదటి పేజి తరువాయి)

అందులో భాగంగా విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ నేతృత్వంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్ చందర్, ముఖ్యమంత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం. హరికృష్ణ ఇతర ఉన్నతాధికారులు విదేశీ విద్యావకాశాలు కల్పించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విదేశీ విద్యా కో ఆర్డినేటర్ డాక్టర్ కుమార్ అన్నవరపు తెలిపారు. కరోనా నేపథ్యంలో విద్యార్థుల కోసం అమెరికాలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి మన రాష్ట్ర ఔత్సాహిక విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషించే, విద్యార్థులకు అవగాహన కల్పించేలా అంతర్జాల సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమెరికాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వంద విశ్వవిద్యాలయాలను ఇలా ఒకవేదికపైకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఎడ్యుకేషన్ యూఎస్ఏ నిర్వహించే తన వార్షిక యు.ఎస్.యూనివర్సిటీ ఫెయిర్‌ను ఈ సారి అంతర్జాల సదస్సుగా నిర్వహించాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్, అమెరికాలోని విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

### ఎన్నో ఉపయోగాలు

ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అమెరికాలో డిగ్రీ చదవాలి అనుకునేవారికి, అక్కడ మాస్టర్స్, పీహెచ్‌డీ చేయాలనుకునే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో చుదువకోవడానికి ఉన్న అవకాశాల గురించి విద్యార్థులు సులభంగా తెలుసుకోవచ్చు. అక్కడ అకడిమిక్ కార్యక్రమాలు, విశ్వవిద్యాలయ వాతావరణం, విద్యార్థులకు చదువుకోవడానికి కల్పించే ఆర్థిక సహకారం, అమెరికా కళాశాలలు, విశ్వ విద్యాలయాలకు దరఖాస్తు చేసుకునే విధానం తదితర అనేక అంశాల గురించి ఆయా వర్సిటీలకు చెందిన అధికారులే స్వయంగా వివరిస్తారు. EducationUSA అనేది అమెరికా ఉన్నత విద్యకు సంబంధించి సమాచారం అందించే అధికారిక సంస్థ. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 425 అంతర్జాతీయ విద్యార్థి సలహా కేంద్రాలను కలిగి ఉంది. ఈ కేంద్రాల ద్వారా అమెరికాలోని విద్యా సంస్థలకు సంబంధించి కచ్చితమైన సమాచారం అందిస్తుంది. అమెరికా విశ్వ విద్యాలయ ప్రతినిధులతో ముఖాముఖి సంప్రదించుకునే అవకాశం. కోర్సుల గురించి మన సందేహాలను నివృత్తి చేసుకునే వీలు. చదువు కోసం అమెరికా అందిస్తున్న ఆర్థిక సహాయంపై వివరాలు తెలుసుకునే అవకాశం. వర్సిటీలకు సంబంధించి తాజా బ్రోచర్‌ను డౌన్‌లోడు చేసుకోవచ్చు

**ఈ లింక్ ద్వారా పాల్గొనవచ్చు:** ఈ సదస్సులో పాల్గొని, అమెరికా విశ్వవిద్యాలయ అధికారులతో నేరుగా సంప్రదించాలనుకునే వారు ఈ అంతర్జాల లింక్‌ల ద్వారా సదస్సులో పాల్గొనవచ్చు. గ్రాడ్యుయేట్ ఫెయిర్ (మాస్ట్స్, పీహెచ్‌డీ కార్యక్రమాలు) తేదీ, సమయం: అక్టోబరు 2 శుక్రవారం, 3 శనివారం, సాయంత్రం 5:30 గంటల నుంచి 10:30 గంటల వరకు నమోదు కొరకు : bit.ly/EdUSAFair20-Bmail అండర్ గ్రాడ్యుయేట్ ఫెయిర్ (అసోసియేట్ మరియు బ్యాచిలర్స్ ప్రోగ్రామ్స్) తేదీ, సమయం: అక్టోబరు 9 శుక్రవారం, 10 శనివారం, సాయంత్రం 5:30 గంటల నుంచి 10:30 గంటల వరకు నమోదు కొరకు : bit.ly/UGEdUSAFair20-BMail అండర్ గ్రాడ్యుయేట్ ఫెయిర్ (అసోసియేట్ మరియు బ్యాచిలర్స్ ప్రోగ్రామ్స్) తేదీ, సమయం: అక్టోబరు 9 శుక్రవారం, 10 శనివారం, సాయంత్రం 5:30 గంటల నుంచి 10:30 గంటల వరకు నమోదు కొరకు : bit.ly/UGEdUSAFair20-BMail ఈ సదస్సుల గురించి విద్యార్థులకు ఏవైనా అనుమానాలుంటే విద్యార్థులు educationalcoordinator20@gmail.com, usiefhyderabad@usief.org.in మెయిల్ చిరునామాలో సంప్రదించవ్చు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కుమార్ అన్నవరపు కోరారు.

## కిడ్నీ రోగికి భానోజీనాయుడు ఆర్థిక సహాయం

**రణస్థలం, వార్తావళి, సెప్టెంబర్ 28:** మండలంలో రణస్థలం గ్రామానికి చెందిన కేలం అప్పారావు(38) పెట్రోల్ బంక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇంతలో ఆరోగ్యం బాగులేదని ఆసుపత్రికి వెళ్ళి పరిక్షలు చేయగా రెండు కిడ్నిలు పాడయ్యాయని వైద్యులు చెప్పారు. అసలే నిరుపేద కుటుంబం వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న కేలం అప్పారావు కుటుంబాన్ని ప్రముఖ వ్యాపారవేత్త పిన్నింటి బానోజినాయుడు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కేలం అప్పారావుకు పెద్ద కష్టం వచ్చి పడిందని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. బానోజినాయుడుతో పాటు రణస్థలం యూత్ కూడా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో కెల్ల హేమంత్, మజ్జి వెంకటరమణ, ముదడ్ల రమణ మరియు రణస్థలం యూత్ పాల్గొన్నారు.

## 58వ వార్డులో బోర్‌వెల్ ప్రారంభం

**మల్కాపురం, వార్తావళి, సెప్టెంబర్ 28:** 58వార్డ్ రాంనగర్‌లో బోరెవెల్‌ను ఆదివారం వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ లో పెండింగ్ లో ఉన్న పనులు వెస్ట్ ఇంచార్జి మాజీ శాసనసభ్యుడు విజయ ప్రసాద్ మల్ల దృష్టికి తీసుకుని వెళ్లగా స్పందించి అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న వైస్సార్సీపీ నాయకలు గొందేసి సత్యనారాయణ రెడ్డీ, వరహా లు, రమణ, సుబ్బలక్ష్మి, తాతాజీ, జగన్నాధం, ముకుంద, కాశీ, కన్న బాబు, రాంబాబు, మాత రాజు, బుజ్జి, సాయి కిషోర్, మహిళలు పాల్గొన్నారు.

## 62వ వార్డులో ఓటరు నమోదు

**మల్కాపురం, వార్తావళి, సెప్టెంబర్ 28:** పశ్చిమ నియోజకవర్గం 62వార్డులో ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమాన్ని 62వార్డు బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల కార్పోరేటర్ అభ్యర్థి ములకలపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రకాష్ నగర్ ఏడు గుళ్ళు జంక్షన్లో అరుంధతి సేవా సంఘంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓట్లును తొలగించి భారీ మూల్యంతో ఓటమి మూట కట్టుకుంది అని ఎద్దేవా చేశారు. అటువంటి పొరపాట్లును సరిద్దిటానికి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి, ములకలపల్లి ప్రకాష్ శ్రీకారం చేయడం అభినం దనీయమని అన్నారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చుక్కా శ్రీనివాసరెడ్డి(ఆర్.ఎస్.ఎస్), శరత్ చంద్ర గుప్తా (బి.ఎమ్. ఎస్), బిజెపి నాయకులు డా.ముఖేష్ ఠాకూర్, 40వార్డు, పి.మన్మధరావు, పి.అభినయ్ 59వార్డు, ధర్మ్ దేవ్ యాదవ్, కె. వసుంధరా 60వార్డు, పి.అప్పలరాజు 61వార్డు, నూకరాజు, ఆకాష్ 62వార్డు, వి.ధనుంజయ్ 63వార్డు, జనసేన నాయుకులు నగేష్, ఋషి, శ్రీకాంత్, శ్రీను , బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 28:** కడుపు నొప్పి తాళలేక యువకు డు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన భీమిలిలో చోటుచేసు కుంది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం విశాఖ, జాలా రిపేటకు చెందిన పిల్లా వీర్రాజు(18) గాజువాకలో కాకతీయ ఐటిఐ లో ఎలక్ట్రానిక్ ట్రేడ్‌లో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆదివారం ఉద యం తీవ్రంగా కడుపు నొప్పి రావడంతో గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్.ఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ స్కూల్ టీచర్లకు నిత్యావసర సరకుల పంపిణీ

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 28:** కోవిడ్ కారణంగా ఆర్థికంగా ఇ బ్బందులు పడుతున్న టీచర్లకు ఎం.ఎన్. ఆచారి మాస్టర్ స్టూడెంట్స్ గ్రూప్ మరియు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ల ఆధ్వర్యంలో బియ్యం మరియు నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. స్థానిక సన్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కరోనా లాక్ డౌన్ కారణంగా పాఠశాలలు మూత పడడంతో వేతనాలు లేక అవస్థలు పడుతున్న ఉపాధ్యాయులను ఆదుకోవడం కోసం ఫాబ్ మరియు ఎం.ఎన్. ఆచారి మాస్టర్ స్టూడెంట్స్ గ్రూప్ ల సభ్యుల సహకారంతో ముప్పై ఐదు మంది ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి 25 కేజీ ల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్. ఆచారి మాస్టర్, హిందు ధర్మ పరి రక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు, సీనియర్ వైస్సార్సీపీ నాయకులు కొప్పల రమేష్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు కాళ్ళ సన్నీ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ప్రతినిధులు సతీష్,; అరుణ్ కుమార్, భీమిలి ప్రెస్ క్లబ్ కోశాధికారి అడిదం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్కూల్‌లో 19వ మెగా రక్తదాన శిబిరం

**భీమునిపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 28:** స్థానిక సన్ స్కూల్, హోటల్ బ్లిస్, లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్, లయన్స్ క్లబ్ భీమిలి కోస్ట్, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, భీమిలి ప్రెస్ క్లబ్, వుయ్ కేర్ యూ, వృక్ష ఫౌండేషన్, మాతృభూమి, ఇతర స్వచ్ఛంద సంస్థ ల ఆధ్వ ర్యంలో ఆదివారం భీమిలి సన్ స్కూల్ లో మెగా రక్తదాన శిబిరం జరిగింది. కోవిడ్ కారణంగా విస్తృత భద్రతల తో ఈ రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. గత ఆరు నెలలు గా కరోనా వలన లాక్ డౌన్ నేపథ్యంలో బ్లడ్ బ్యాంక్ లలో రక్త నిల్వల కొరత చాలా ఎక్కువగా ఉందని, ఈ సమయంలో నిర్వహించే ఈ శిబిరం ఎంతో ఉపయోగకరమని ఎ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వివరించారు.



వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు" పథకం పోస్టర్‌ను ఆ విష్కరిస్తున్న పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,, జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్,, ఎస్. నాగలక్ష్మి, సిఎండి ఎపిఇపిడిసిఎల్, ఎంపి, ఎమ్మెల్యేలు.

**– అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**



వైఎస్సార్ జలకళ కార్యక్రమంలో భాగంగా కలక్టరేటు ఆవరణ లో బోరు బావులను తవ్వే రిగ్గు వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,, జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్,, ఎంపీలు, ఎమ్మెల్యేలు.

**– అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ దక్షిణం**

## విప్లవ వీరుడు భగత్ సింగ్



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 28:** విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్ 114 వ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఎ.ఐ.వై.ఎఫ్) ఆధ్వర్యంలో విశాఖపట్నం రామనగర్ లైన్స్ క్లబ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు సందర్శించి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ అతి చిన్న వయసు 23 సం"లోనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడ లాడించి అసువులు బాసిన యువ కిశోరం సాహిద్ భగతసింగ్ అని నేటి తరం యువత ఆయన స్ఫూర్తితో జన్మదినం రోజున అఖిల భారత యువజన సమాఖ్య రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె.సత్యాంజనేయ, ఎఐవైఎఫ్ జిల్లా నగర కార్యదర్సులు జి.బుజ్జి గణపతి, వి.అమర్, వి.సత్యనారాయణ, మధురెడ్డి, హరీష్, రాజు పాల్గొన్నారు.



గుర్రం జాషువా"" 125 వ జయంతి సందర్భముగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస రావు,, అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీమతి వంగ పండు ఉష,, ఛైర్ పర్సన్,, ఆం ప్ర రాష్ట్ర సృజనాత్మకత మరియు సం స్కృతి సమితి,, ఎమ్మెల్యే లు అన్నంరెడ్డి అదీప్ రాజు,, గొల్ల బాబురావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**– అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ ఉత్తరం**



విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోని ఆలయాలనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ఆటకట్టించారు పోలీసులు. ఈ ముఠా ఇటీవల కాలంలో 27 ఆలయాల్లో నేరాలు చేసినట్లు విజయనగరం జిల్లా పోలీసులు గుర్తించారు. విశాఖలోని మధురవాడ వాంబే కాలనీకి చెందిన మొగిలిపల్లి నాగార్జున.. తోట వీరబాబు మరుపల్లి ధనరాజు సహా ఆరుగురు సభ్యులు ముఠాగా ఏర్పడి గత కొంత కాలంగా ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా సభ్యుల్లో ఒకరికి ఆటో ఉండడంతో ఇందులో తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నారు. ఇలా, విజయనగరం జిల్లాలో వరుసగా ఆలయాల్లో హుండీలు పగలగొట్టారు. ఈ దుశ్చర్యలకు పాల్పడిన ఈ నేరస్థులను విజయనగరం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు.

**– అర్జా రాజేష్ వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖ తూర్పు**

## నాడులోనే ఉన్నారు - నేడుకి ఎప్పుడు వస్తారు?

### ఐటీడీఏ పి.ఓ డా.వెంకటేశ్వర్ సలిజామల



**పాడేరు, వార్తావళి, సెప్టెంబర్ 28:** మనబడి నాడు నేడులో రూ.104 కోట్లతో పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ సలిజామల పేర్కొన్నారు. సోమవారం మనబడి నాడు నేడు పనులపై ఇంజనీరింగ్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలో 33 శాతం మాత్రమే పనులు జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల రూపురేఖలు మార్చి సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు నాడు నేడు కాన్సెప్ట్ అర్థం చేసుకుని ,హెచ్ ఎంలు, ఇంజనీరింగ్ అధికారులు ,సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వచ్చే సోమవారం హెచ్ ఎంలు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. నిధులు సక్రమంగా వినియోగించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాని జి.కె.వీధి ,అరకులోయ, చింతపల్లి ఏపీఓ లకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. జి.మాడుగుల మండలంలో తక్కువమంది లేబర్ పనులుచేస్తున్నారని జి. మాడుగుల ఏ.పీఓ కు ఎంపిడిఓ కు షోకాజ్ నోటీస్ జారీచేశారు. ఏజెన్సీలో రూ.1.82కోట్లు సస్పెండ్, రెజెక్టు చెల్లింపులు వెంటనే కూలీలకు చెల్లించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఈ ఈ కె.వి.ఎస్.ఎన్ కుమార్ ,పి.ఆర్.ఈఈ ఆర్.కె.భాస్కర్, పి ఐ యు ఈ శ్రీనివాసరావు పీఆర్ డి ఈ కొండయ్య పడాల్ ,ఎస్ ఎం ఐ డి ఈ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## చిల్లర వర్తకులకు ఐడి కార్డులు పంపిణీ



**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 28:** విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం, 80 ఫీట్ రోడ్డులో విశాఖ ఫుట్ పాత్ మరియు తోపుడు బల్ల కార్మిక సంక్షేమసంఘం అక్కయ్యపాలెం ఆధ్వర్యంలో పాత 32,34 వార్డులలో ఉన్న చిల్లర వర్తకులకు ఐ డి కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీ కె.కె రాజు గారులి పాల్గొని వారి చేతులు మీదుగా వర్తకులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బానాల శ్రీను, అనిల్ కుమార్ రాజు, నీలి రవి, హాబీబ్, ఎవిఎస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి కుల క్రీడాకారులకు ప్రోత్సాహం అందివ్వాలి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 28:** దేశ వ్యాప్తంగా ఉన్న రెల్లి కులస్తులకు వివిధ రంగాల్లో, క్రీడల్లో చక్కటి ప్రతిభ ఉన్నా ప్రోత్సాహం లేక పేదరికంతో చాలా వెనుకబడి ఉన్నారని వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దాతలు స్పందించి తగిన విధంగా ప్రోత్సాహాన్ని అందిస్తే జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో సైతం చక్కటి ప్రతిభను చూపి ఎన్నో విశిష్టమైన పతకాలను సాధించి దేశ, రాష్ట్ర పేరుప్రఖ్యాతులను నలుమూలలా వ్యాపింపజేసే ప్రక్రియలో ఎస్సీ 'రెల్లి' కులస్తులు ముందువరుసలో ఉంటారని ఫుట్బాల్ క్రీడాకారుడు సింగంపల్లి తేజ అన్నారు. రెల్లికులస్తుల్లో కష్టపడేతత్వం, తెగువ, ధైర్యం నిండుగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సి 'రెల్లి' కులస్తులకు సుమారు అన్ని రాంగాల్లో, క్రీడల్లో ప్రతిభాపాటవాలు నిండుగా ఉన్నా సరే తగిన విధంగా ప్రోత్సాహం లేక ప్రభుత్వ ఉద్యోగాలకు, వివిధ రకాలైన ఉపయోగాలను వారు పొందలేకపోతున్నారని ఈ సందర్భంగా సింగంపల్లి తేజ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ఎస్సి 'రెల్లి' కులస్తుల ప్రతిభాపాటవాలను చూసి తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా సింగంపల్లి తేజ కోరారు.

## సామాజిక అసమానతల నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన వ్యక్తి గుర్రం జాషువా



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, సెప్టెంబర్ 28:** సామాజిక అసమానతల నిర్మూలనకు నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాకవి గుర్రం జాషువా అని మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ అన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో గుర్రం జాషువా 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక భావాలు గల సంప్రదాయ కవిగా, నవయుగ కవితా వైతాళికునిగా జాషువా అసమానతల నిర్మూలనకు క్రుషి చేశారన్నారు. వైకాపా తూర్పు సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ పద్యమంటే భయపడే వారిలో కూడా సున్నితమైన పదజాలంతో సంఘ విధానాల మీద పలు కవిత్వాలను సమాజంపై ప్రయోగించారన్నారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, రచయిత పి. శ్యామ్ సుందర్, రైల్వే ప్రసాద్, ఉప్పిలి శ్రీకాంత్, ఎన్. ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. తొలుత జాషువా విగ్రహానికి పలువురు పూలమాలలు వేశారు.



నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గారి 125వ జయంతి సందర్భంగా బీచ్‌రోడ్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలు, ముఖ్యనాయకులతో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాషువా గారి రచించిన గబ్బిలం, ఫిరదౌషి, క్రీస్తు చరిత్ర, మరెన్నో విషయాలను గుర్తుచేశారు. అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చివరిగా వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో గుర్రం జాషువా గారి ఉత్సవాలు కార్యక్రమంలో వంశి పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు వాసుపల్లి భరోసా



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 28:** 35 వ వార్డు పోలీస్ బ్యారక్స్ దగ్గర గత30 ఏళ్లుగా ఫ్యూట్పాత్ మీద బట్టలు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇదే ప్రాంతంలో షెడ్లు నిర్మించమని ఏ నాయకుడికి విన్నవించినా పట్టించుకోలేదని బట్టల వ్యాపార సంఘం యూనియన్ సభ్యులు అన్నారు. ఈరోజు ఫుట్పాత్ బట్టల వ్యాపార యూనియన్ సభ్యులు,వైఎస్సార్ సిపి నాయకుడు బొగ్గు శ్యామ్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే గణేష్ కుమార్ కలసి బ్యారక్స్ వద్ద షెడ్లు నిర్మింప జేయమని వినతిపత్రం సమర్పించామని దీనికి ఎమ్మెల్యే సానియకూలంగా స్పందించి వీలైనంత తొందరగా చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006